# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :59 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 24-04-2024 | పేజీలు:4 వెల: 2.00


## ప్రకాశ్‌గౌడ్‌ను వారించిన కెటిఆర్

హైదరాబాద్,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరడంపై సందిగ్ధత నెలకొంది. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆయనను బుజ్జగించి, వెనక్కి తగ్గేలా చేశారని ప్రచారం సగుతోంది. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరే నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గౌడ్ కాంగ్రెస్‌లో చేరతారంటూ గత కొద్దిరోజులుగా వినిపించిన వార్తలకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. అయితే ప్రకాష్‌గౌడ్ వ్యతిరేక వర్గం మాత్రతం కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. మూడు రోజుల కింద సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరికపై ప్రకాష్ గౌడ్ సుముఖత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ అధిష్టానం ఆయనతో చర్చలు జరిపింది. ఎమ్మెల్యేతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. కేటీఆర్‌తో భేటీ అనంతరం ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రకాష్ గౌడ్ చేరిక వాయిదా వాడిన్లటైంది. అయితే ఎమ్మెల్యేకు చెందిన వ్యతిరేక వర్గం మాత్రం కాంగ్రెస్‌లో చేరేందుకు

## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల కిటకిట





కొండగట్టు:హనుమాన్ జయంతి సందర్భంగా తెలంగాణలోని ప్రముఖ హనుమాన్ పుణ్యక్షేత్రం కొండగట్టుకు భక్తులు పోటెత్తారు. శ్రీ ఆంజనేయం.. ప్రసన్నాంజనేయం.. శ్రీరామ జయరామ నామ స్మరణతో కొండగట్టు క్షేత్రం మార్మోగింది. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా కొండంతా కిక్కిరిసిపోయింది.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో కాషాయవర్ణ శోభితమైంది. జయంతి సందర్భంగా ఉదయం నుంచే స్వామివారికి అర్చకులు ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీక్షాపరులు స్వామి వారి సన్నిధిలో దీక్షా విరమణ చేస్తున్నారు. అర్ధరాత్రి నుంచి సుమారు 50 వేల మంది దీక్షాపరులు దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. 22వ తేదీన ప్రారంభమైన ఈ ఉత్సవాలు రేపటితో ముగియనున్నాయి. బుధవారం కూడా భారీ స్థాయిలో దీక్షాపరులు వచ్చి అంజన్నను దర్శించుకోనున్నారు.

హైదరాబాద్ లో వైభవంగా శోభాయాత్ర..

%హనుమాన్ జయంతి సందర్భంగా వీర హనుమాన్ శోభాయాత్ర ను నేడు వైభవంగా నిర్వహించారు.. గౌలిగూడలోని రామ మందిరంలో యజ్ఞంతో హనుమాన్ పూజలను ప్రారంభించారు. అనంతరం శోభాయాత్ర రామ మందిరం నుంచి మొదలైంది. గౌలిగూడ రామ మందిరం నుంచి పుత్లీబౌలి చౌరస్తా, కోటి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా, డీఎంహెచ్ఎస్ సుల్తాన్‌బజార్ క్రాస్‌రోడ్స్, రామ్‌కోఠి క్రాస్‌రోడ్, కాచికూడ క్రాస్‌రోడ్, నారాయణగూడ వైఎంసీఏ మీదుగా చిక్కడపల్లి క్రాస్‌రోడ్స్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, అశోక్‌నగర్, గాంధీనగర్ బ్యాక్‌సైడ్ వైస్రాయ్ హెూటల్, కవాడిగూడ, బన్సీలాల్‌పేట, బైబిల్ హౌస్, రామ్‌గోపాల్‌పేట, ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయాయం వరకు 13 కిలోమీటర్ల మేర శోభాయాత్ర సాగింది. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు..

ఇక కోఠి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా వద్ద సామూహిక హనుమాన్ చాలీసా పఠనం, ముఖ్య అతిథులతో బహిరంగ సభ నిర్వహించారు.

భారీ భద్రత నడుమ

మరోవైపు శోభాయాత్రకు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీస్‌తో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఆక్టోపస్ పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభయాత్ర ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## బీజేపీ హయాంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం: అంతర్జాతీయ మీడియా



న్యూఢిల్లీ,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దేశం నియంత్రణ దిశగా సాగుతున్నదని అంతర్జాతీయ మీడియా సంస్థల్లో కథనాలు భారీగా వస్తున్నాయి. ఇటీవలి కాలంలో ది ఇండిపెండెంట్, ది వీక్, యూకే గార్డియన్, న్యూయార్క్ టైమ్స్, బ్లూమ్‌బర్గ్, రాయిటర్స్, ఫైనాన్సియల్ టైమ్స్ వంటి మీడియా సంస్థలు వివిధ కోణాల్లో కథనాల ద్వారా భారత్‌లోని పరిస్థితులపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశాయి. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే ఆ దేశానికి చెందిన పత్రిక 'హారెట్జ్' తాజాగా ఓ కథనం ఇచ్చింది. ప్రధాని మోదీ హయాంలో భారత్ క్రూరమైన నియంతృత్వం దిశగా సాగుతున్నదని తీవ్ర విమర్శలు చేశారు.భారత్‌లో నెలకొన్న పరిస్థితులకు సంబంధించి ఇటీవల పలు మీడియా సంస్థల హెడ్‌లైన్స్‌ను మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు మీడియా సలహాదారుగా పనిచేసిన పంకజ్ పచౌరి ఆదివారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. మోదీ పాలనలో భారత్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని న్యూయార్క్ టైమ్స్‌లో ఉంది. భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, నియంతృత్వంలోకి జారుకుంటున్నదని 'నిప్పాన్ జపాన్' విమర్శించింది.విపక్షాలను, అధికారాన్ని అణచివేసేందుకు బీజేపీ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకతని ఇండిపెండెంట్‌గా గుర్తించింది. భారత్‌లో చట్టాలు ఏమయ్యాయంటూ ది అట్లాంటిక్ మ్యాగజైన్ కథనం ఇచ్చింది. మోదీ సాక్షిని హిందూ జాతీయవాద ప్రభుత్వం పౌర హక్కులపై దాడులను తీవ్రతరం చేసి యూకే గార్డియన్ విమర్శించింది. ప్రజాస్వామ్యానికి తల్లి వంటి భారతదేశంలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని ఫైనాన్సియల్ టైమ్స్ అభిప్రాయపడింది. మోదీ విధానాలను ప్రగతిశీల దక్షిణాది నివేదికలు తిరస్కరిస్తున్నాయని బ్లూమ్‌బర్గ్ ఓ కథనం ఇచ్చింది.

## ప్రజా జీవితంలో ఉంటా.. మాజీ ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ,ఉప రాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భావించా.. అందుకే రాలేదు.. కానీ ప్రజా జీవితంలో ఆక్టీవ్‌గా ఉంటానని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్యనాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. . ప్రజా సమస్యలను, ఇతర అంశాలను ప్రధానితో చర్చించానని అన్నారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తెలిపారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తానని అన్నారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తా అన్నారు. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని తెలిపారు. నేతలు పార్టీలు మారడం ట్రెండ్ గా మారిందని అన్నారు.ఇది డిస్ట్రబింగ్ ట్రెండ్ అని కీలక వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరోచ్చు అన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లాను బలోపేతం చేయాలన్నారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని తెలిపారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవంజజ నేను ఉచితాలకు వ్యతిరేకం అన్నారు. విద్య ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని, ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతిపరులను ప్రజలు తిరస్కరించాలన్నారు. పార్టీకి నేను ఇచ్చే స్థానం నా జీవితంలో మారదన్నారు. ఫిరాయింపులను ప్రోత్సహించవద్దని అన్నారు.ఫిరాయింపుల నిరోధక చట్టానికి మరింత పదును పెట్టాలన్నారు. పార్టీ మారిన వారు వెంటనే పదవికి రాజీనామా చేయాలన్నారు. రాముడు ఒక మతానికి చెందిన వ్యక్తి కాదని, రాముడు ఈ దేశానికి ఆదర్శ పురుషుడని పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇబ్బడి ముబ్బడిగా మేనిఫెస్టోల్లో హామీలు ఇస్తున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తగిన ఆర్థిక వనరులను పార్టీలు చూపించాలని అన్నారు. అప్పులు పెరిగిపోతున్న ఈ సమయంలో ఉచితాలు మానుకోవాలన్నారు. విద్య, వైద్యాన్ని ఉచితంగా నాణ్యంగా ఇవ్వాలన్నారు. దూషించే వారిని ఈ ఎన్నికలలో ఓడించాలని తెలిపారు. ఏ పార్టీకైనా మీరు ఓటెయ్యండి.. అవినీతిపరులకు ఓటు వేయవద్దని సూచించారు.

## ఖమ్మం టికెట్.. రంగంలో ట్రబుల్ షూటర్ డీకే




హైదరాబాద్,ప్రధానపార్టీలన్నీ కన్నేయడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ ఒకే ఒక్క పార్లమెంటు సీటు... పొలిటికల్‌గా పొగలు రాజేస్తోంది. మిగతా పదహారూ ఒక లెక్క..ఆ ఒక్కసీటూ మరో లెక్క అన్నట్లుగా మారింది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాక రేపుతోంది ఖమ్మం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థి ఎంపిక కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది.ప్రధానపార్టీలన్నీ కన్నేయడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ ఒకే ఒక్క పార్లమెంటు సీటు%ా% పొలిటికల్‌గా పొగలు రాజేస్తోంది. మిగతా పదహారూ ఒక లెక్క..ఆ ఒక్కసీటూ మరో లెక్క అన్నట్లుగా మారింది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాక రేపుతోంది ఖమ్మం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థి ఎంపిక కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది. దీని కారణం ఆ ముగ్గురు మంత్రులేనట.. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కటిగా నిలబడి పార్టీని గెలిపించిన ఆ ముగ్గురే.. లోక్‌సభ ఎన్నికల్లో పంతాలకు పోతున్నారట. ఈ ఎపిసోడ్‌లోకి కర్ణాటక డిప్యూటీ సీఎం డికె శివకుమార్ ఎంట్రీ ఇవ్వబోతున్నారట.ఫైర్‌బ్రాండ్ ఉండగా ఆ సీటు వైపు చూసే సాహసం కూడా ఎవరూ చేయరనుకున్నారు. కానీ అధికారపార్టీలో ముఖ్యనేతలంతా టికెట్ ప్లీజ్ అంటూ క్యూ కడుతున్నారు. ముగ్గురు మంత్రుల కుటుంబాలనుంచి టికెట్లకోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. లోకల్‌గానే పొజిషన్ టైట్‌గా ఉంటే.. వేరే ప్రాంతాల సీనియర్లకు కూడా ఆ సీటే హాట్‌కేకులా కనిపిస్తోంది.తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత, ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలకు గాను 9 స్థానాలను గెలుచుకున్న ఖమ్మం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా అవతరించింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. జిల్లాలో 10 మంది ఎమ్మెల్యేలకు 10 మంది ఉన్నారు. ఈ క్రమంలో ఖమ్మంలో గెలుపెవరిది అంటే అక్కడి ఫలితాలు, ఓటరు రాజకీయ చైతన్యం కాస్తా విశ్లేషకులను ఆలోచింపచేస్తోంది. ఇందిరాగాంధీ గాలి వీచినా.. ఎన్టీఆర్ హవా కొనసాగినా.. బీఆర్ఎస్ దూసుకెళ్లినా.. ఇందుకు భిన్నంగా తీర్పు ఇస్తున్నారు జిల్లా ఖమ్మం ఓటర్లు.రాష్ట్రమంతా ఓ గాలి వీచినా.. ఆ జిల్లా మాత్రం నేను సెపరేటు అంటోంది. హేమాహేమీలు తమ లెజెండరీ హవాలో రాష్ట్రం మొత్తం ఊడ్చేసినా తాను మాత్రం ఎవరికి అర్థం కాను అంటోంది. రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఆ జిల్లా రూటే సెపరేటు. అక్కడి ఓటర్ల నాడి పట్టడం రాజకీయ పార్టీలకు విషమ పరీక్షే. గడిచిన కొన్ని దశాబ్ధాలుగా వచ్చిన ఫలితాలు గమనిస్తే ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అన్ని పార్లమెంట్ సెగ్మెంట్‌లు వేరు.. ఆ సెగ్మెంట్ వేరు. ఈసారి ఓటరు అక్కడ ఎవరికి పట్టం కట్టబోతున్నారన్నదీ ఆసక్తికరంగా మారింది.సహజంగానే ఖమ్మం లోక్‌సభ సీటును గెలవడం కాంగ్రెస్‌కు కేక్‌వాక్ అయితే సరైన అభ్యర్థిని ఎంపిక చేయడం ఆ పార్టీకి పెద్ద సమస్యగా మారింది. నామినేషన్ల సమర్పణకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నా.. భారీ పోటీ కారణంగా సరైన అభ్యర్థిని ఎంపిక చేయలేకపోయింది. ప్రధానంగా ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మధ్య పోటీ నెలకొంది.శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ కావాలని కోరుతుండగా, విక్రమార్క తన భార్య మల్లు నందిని కోసం లాబీయింగ్ చేస్తున్నారు. మరో మంత్రి తమ్మల నాగేశ్వరరావు కూడా ఇదే స్థానం నుంచి తన కుమారుడుని పోటీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ ముగ్గురు ఉమ్మడి ఖమ్మం జిల్లా వారే కావడం విశేషం. ముగ్గురిలో ఎవరినైనా ఎంపిక చేయడంలో హైకమాండ్ ఇరుకున పడింది. సమస్యను నిర్ణయించుకోలేక కాంగ్రెస్ హైకమాండ్ ఈ విషయాన్ని దాని ట్రబుల్ షూటర్, కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు అప్పగించిందట. ఈ అంశంపై చర్చించేందుకు ఆయన భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇద్దరినీ బెంగళూరుకు పిలిపించారు. ఈ మేరకు మంగళవారంలోగా నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.అయితే బెంగళూరు నుండి వచ్చిన సమాచారం ప్రకారం, ఇరిద్దరినీ కాదని పార్టీ మూడవ అభ్యర్థిని ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. ఖమ్మం స్థానానికి మాజీ ఎంపీ ఆర్ సురేందర్ రెడ్డి కుమారుడు ఆర్ రఘురామి రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. దాంతో పాటు మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితర పేర్లను కూడా పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. చూడాలి మరీ కేక్‌వాక్ లాంటి ఖమ్మం స్థానంలో కాంగ్రెస్ ఎవరిని నిలబెడుతుందో..!

## మల్కాజ్‌గిరి గెలుపు బీఆర్ఎస్‌దే...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23: మల్కాజ్‌గిరి పార్లమెంట్ కు జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గౌడ్ అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం 132-జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ ఫేజ్ %-% 1,2,3,4, వెంకటేశ్వర కాలనీ ఈస్ట్ అండ్ వెస్ట్ కాలనీలలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మహానగరంలోని అన్ని నియోజకవర్గాలను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. కానీ మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి మాత్రం ఒక్క రూపాయి కూడా ఎక్కడ ఖర్చుపెట్టిన దాఖలాలు లేవన్నారు. ఇలాంటి వారికి పదవులు, రాజకీయాలు మాత్రమే అవసరమని ప్రజా సంక్షేమం కాదన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో పదవుల కోసం పాకులాడే బిజెపి, కాంగ్రెస్ పార్టీలను పక్కకు పెట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రావిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ నేత, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్, ఎల్లా గౌడ్, తోకల నాగేష్, ఇందిరా రెడ్డి, వెంకటేశ్వర నగర్ నుండి వేణుగోపాల్, మహేశ్వర్, సంజీవరెడ్డి, లక్ష్మణ్, రామ్మోహన్, మురళి, మూర్తి, ఎమ్.ఎన్.రెడ్డి నగర్ ఫేస్ -1 మరియు ఫేస్ %-% 2 నుండి సంపత్ గౌడ్, రవీందర్ గౌడ్, పరమేశ్వర్ గౌడ్, బాపిరెడ్డి, శ్రీనివాస్, బిక్షపతి, విజయ్, రామాంజనేయులు, రఘుపతి, స్వామి, వెంకటేష్, జనార్ధన్, రమేష్, బాల్ రెడ్డి, చంద్రశేఖర్, కుమార్, శ్రీకాంత్ రెడ్డి లు, ఎమ్.ఎన్.రెడ్డి నగర్ ఫేస్-3 నుండి రాముడు యాదవ్, సుధా శంకర్,ఎం.ఎన్.రెడ్డి నగర్ -4 : గోవర్ధన్ రెడ్డి, నాగేశ్వరరావు, మోహన్ రావు, శంకర్, మోహన్, చంద్రారెడ్డి, సంజీవరావు, మధన్ తదితరులు పాల్గొన్నారు.

## శశిథరూర్‌దే మళ్లీ గెలుపు.. ప్రకాశ్ రాజ్ కీలక వ్యాఖ్యలు



తిరువనంతపురం : కేరళలోని తిరువ నంతపురం లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శశి థరూర్ మళ్లీ గెలవబోతున్నారని కన్నడ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శశి థరూర్ మరోసారి గెలిచి.. లోక్‌సభకు వెళ్తారని పేర్కొన్నారు. శశి థరూర్‌కు అండగా నిలబడడానికే తిరువనంతపురం వచ్చాను అని ప్రకాశ్ రాజ్ స్పష్టం చేశారు. ఆయన తనకు స్నేహితుడు అని, గత దశాబ్ద కాలం నుంచి ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నానని తెలిపారు. ఇలాంటి వ్యక్తిని మనం ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు ప్రకాశ్ రాజ్.తిరువనంతపురం నుంచి పోటీ చేస్తున్న బీజేపీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై ప్రకాశ్ రాజ్ తీవ్ర విమర్శలు చేశారు. కర్నాటక నుంచి 18 ఏళ్ల పాటు రాజ్యసభ ఎంపీగా పనిచేసిన రాజీవ్ చంద్రశేఖర్ ఆ సమయంలో రాష్ట్రానికి సంబంధించిన ఏ ఒక్క డిమాండ్ కూడా నెరవేర్చలేదని ప్రకాష్ రాజ్ విమర్శలు గుప్పించారు. తాను ఓ నటుడనని, రాజకీయ నేతను కాదని, కానీ సామాన్య ప్రజల రాజకీయాలపై కూడా మాట్లాడాలని ప్రకాష్ రాజ్ అన్నారు. తాను మౌనంగా ఉండకపోవడం వల్లే ప్రజలు తనను ఇష్టపడతారు. తనకు కేరళ అంటే చాలా, మోడీ పాలనలో తాను ఇష్టపడతానని చెప్పారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు...




న్యూఢిల్లీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన స్దాయికి తగని వ్యాఖ్యలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని కాంగ్రెస్ ఆక్షేపించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆస్తులు పున:పంపిణీ చేసి కొందరికి వాటిని కట్టబెడుతుందని మోదీ చేసిన వ్యాఖ్యలు ఆయనజారుడుత దిగనానికి నిదర్శనమని గుర్తించాయి. రాజస్థాన్‌లోని జలోర్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ దేశ వనరులపై తొలి హక్కు ముస్లింలకు ఉంటుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు.

కాంగ్రెస్ పార్టీ మీ ఆస్తులను లాగేసుకుని తమకు ఇష్టమైన వారికి కట్టబెడుతుందనే తరహాలో మోదీ మాట్లాడటం సరైంది కాదని వ్యాఖ్యానించింది. దేశ ప్రధాని నుంచి ఆ తరహా ప్రకటనను దేశం ఆశించలేదని కాంగ్రెస్ ఎంపీ కే. సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రధాని చేసిన వ్యాఖ్యలు సహించరానివని పేర్కొన్నాయి. గతంలో మాజీ ప్రధానులు ఎంతో హుందాగా, మర్యాదగా వ్యవహరించేవారాన్ని, వారు విపక్షాన్ని గౌరవించేవారాన్ని గుర్తుచేశారు. ప్రతిపక్షాలను అప్పటి ప్రధానులు విమర్శించినా హుందాగా వ్యాఖ్యలు చేసేవారని ఆయన ప్రకటించారు. ఇక కేరళలో తమ ప్రచారం సాఫీగా సాగుతోందని, గత ఎన్నికల కంటే మెరుగైన స్థానాలు సాధిస్తామని చెప్పారు.

## సంపాదకీయం

బుధవారం 24-04-2024

# చూపుడు వేలు

చూపుడు వేలు పైకి చూపడం బోధనా అధికారానికి సంకేతం. ఇది రాఫెల్ రచించిన 'ఏథెన్స్ పాఠశాల'లో ప్లేటో చిత్రాలలో కనిపిస్తుంది. 'అంబేద్కర్ చూపుడువేలు/ భారతదేశ ఆత్మగౌరవానికి/ చెరగని చారిత్రక గుర్తు/ పార్లమెంటును ప్రశ్నిస్తున్న/ అంబేద్కర్ చూపుడువేలు/ చరిత్ర చెరిగిపోయే/ చాక్‌పీస్ రాత కాదు' రచయిత కత్తి పద్మారావు. చూపుడు వేలు దేశ భవిష్యత్‌కు దిక్సూచి. ఇది దేశ భవిత దిశను నిర్ణయిస్తుంది. లోక్‌సభ ఎన్నికలు–2024 ప్రారంభానికి గుర్తుగా గూగుల్ సైతం చూపుడు వేలుపై సిరా గుర్తు వేసిన చిహ్నంతో వున్న డూడుల్‌ను ఏప్రిల్ 19న విడుదల చేసింది. ఓటు ప్రతి ఒక్కరికి ఎడమచేతి చూపుడు వేలుకు సిర చుక్క పెడతారు. ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో అతిపెద్ద ఎన్నికల పండగ. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 97 కోట్ల మంది ఓటర్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకునే ఎన్నికలివి. 18వ లోక్‌సభ కోసం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు దశల్లో 543 ఎంపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటు ప్రతి ఒక్కరూ 'నేను ఓటు వేశానోచ్' అన్నట్టుగా చూపుడు వేలు సగర్వంగా వేస్తారు. కానీ, మన ఓటు సద్వినియోగం అయిందా అన్నదే ప్రశ్న. అంతేకాదు, ఓటు హక్కు వినియోగించుకోవడానికి చాలామంది ఆసక్తి చూపారు. కొందరు ప్రలోభాలకు లొంగిపోతారు. మరికొందరిలో దీనివల్ల ఉపయోగం ఏముందిలే అన్న ఉదాసీనత. కానీ, ఇవి దేశ భవితను నిర్ణయించే ఎన్నికలు. గత ఐదేళ్లుగా పాలకులు చెప్పింది విన్నాం. చేసింది చూశాం. ఇప్పుడు మనవంతు. 'మన భవిష్యత్‌కు మనమే రూపురేఖలు దిద్దుకోవాలి' అంటాడు షేక్స్పియర్. చూపుడు వేలితో సరైన తీర్పు చెప్పాల్సిన సమయం ఇది. మైనారిటీలపై విద్వేష రాజకీయాలను క్రమపద్ధతిలో వ్యాప్తి చేయడం ద్వారా భారతదేశ వైవిధ్యాన్ని నాశనం చేసేందుకు మోడీ ప్రభుత్వం తెగబడింది. 'అజ్ఞానాన్ని కడుక్కోమన్న ప్రతిసారి/ అంధకారపుగెవుల్లో తోయడానికే ఎత్తులేస్తాడు గాని/ ఇదిగో మరకని వేలెత్తి చూపిస్తాడా?!/ చూపుడు వేలుపై ప్రశ్నను మొలవనిస్తాడా??' కవి పల్లిపట్టు నాగరాజు అంటారు. వారి తప్పులు ఎత్తి చూపకూడదు. వారిని ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. అందుకే మనకు 'చూపుడు వేలు' వుండకూడదని మోడీ పరివారం కోరుకుంటోంది. 'సిర చుక్క మౌనం పాటిస్తే/ సార చుక్క రాజ్యమేలుతుంది/ మేధావులు మౌనంగా ఉంటే/ మూరు?లు రాజ్యమేలుతారు' అంటాడో కవి. ఎందరెందరో మహామహుల త్యాగాల పునాదులపై ఏర్పడిన ఆధునిక భారత గణతంత్రం మనుగడ సాగిస్తుందా? జమిలి ఎన్నికలు, ఒకే దేశం–ఒకే ఎన్నిక వంటి నినాదాలు, విధానాల మాటున అధ్యక్ష తరహా పాలనకు, ఆ తరువాత ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కోరుకునే ఫాసిస్ట్ హిందూ దేశంగా మారబోతుందా? అన్నది ఈ దేశ ప్రజల ముందున్న ప్రశ్న. మోడీ తిరిగి గద్దెనెక్కితే, ఇవే చివరి ఎన్నికలైనా ఆశ్చర్యపోనక్కర్లేదన్న పలువురి మాటనూ కొట్టిపారేయలేం. 'నీ చూపుడువేలు/ ఇంకా మావైపునకే చూపుతోంది/ నడకలో, నడతలో/ ఏదో అపసవ్యం/ పసిగడుతోంది' అంటాడు కవి ఆనంద. మన నడకలో, నడతలో నవ్యతను సంతరించుకోవాలి. పదేళ్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల ఒంటివేళ్ళ విప్లవానికి ఇది నాంది. 'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అంటాడు కాళోజీ. మన చూపుడువేలుపై వేయించుకునే సిరా చుక్క కోట్లాది జనానికి దిక్సూచి కావాలి. ఇదే స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగిస్తే%ొ% ఆధునిక భారతదేశం కాపాడబడుతుంది. 'ప్రతి ముప్పై సంవత్సరాలకి బతుకు తాలూకా ఆలోచన మారుతూ ఉంటుంది. సినిమా వాళ్లు దాన్ని ట్రెండ్ అంటారు. వ్యాపారవేత్తలు ఫ్యాషన్ అంటారు. రాజకీయ నాయకులు తరం అంటారు. మామూలు జనం జనరేషన్ అంటారు. కానీ ప్రతి జనరేషన్‌లోనూ ఓ కొత్త థాట్‌ని ముందుకు తీసుకువెళ్లే వాడు మాత్రం ఒక్కడే వస్తాడు. వాడే టార్చ్ బేరర్' అని ఓ సినిమా డైలాగ్. ప్రజా సమస్యలు చట్టసభల్లో ప్రతిధ్వనించాలి. ప్రజా సమస్యలను వినిపించే వేల గొంతుకలు కావాలి. ఇలాంటి గొంతుకలే ఈ దేశాన్ని ముందుకు నడిపించే నిజమైన టార్చ్ బేరర్స్. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, భిన్నత్వంలో ఏకత్వం యొక్క గాయపడిన విలువలకు ఇదే సూచన. భారత్‌ను గెలిపిద్దాం%ొ% మనమూ గెలుద్దాం!!

# సర్వేలపై ఎన్నికల సంఘం స్పందిచాల్సిందే !




న్యూఢిల్లీ,పార్లమెంటుతో పాటు..కొన్న రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నేతలు దూసుకుపోతున్నారు. ఎండల వేడిమి తరుముతున్నా..నేతలు ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ఈ నెలరోజులు కష్టపడితేనే అధికారం దక్కుతుందని వారికి తెలుసు. అందుకే అలవికాని హామీలు గుప్పిస్తున్నారు. నగదు బదిలీలపై ఇష్టం వచ్చినట్లు హామీలు ఇస్తున్నారు. అధికారమే లక్ష్యంగా ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు. దీనికితోడు ఎన్నికల వేళ.. పార్టీలు, అభ్యర్థులకు అనుకూలంగా సర్వేలు వెలువరిస్తున్నాయి. పార్టీలకు అనుకూలంగా సర్వేలు వస్తున్నాయి. ఫలానా పార్టీ విజయం సాధిస్తుందనో లేక..ఫలానా వ్యక్తి గెలుస్తాడనో సర్వేలు పుంఖానుపుంఖాలుగా వార్తలను వెదజల్లుతున్నాయి. యూట్యూబర్లు ఎవరికి వారు తమకు అనుకూలంగా ఉన్న రీతిలో ప్రచారం సాగిస్తున్నారు. ప్రధానంగా కేంద్రంలోమోడీ నేతృత్వంలోని ఎన్‌డి 400సీట్లు దక్కించుకుంటుందని కొందరు..కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని కొన్ని సర్వేలు వెల్లడిస్తున్నాయి. సర్వేలన్నీ ఆయా పార్టీలు తమకు అనుకూలంగా చేయించుకుంటున్నవే తప్ప మరోటి కాదు. ఒక్కో ఎంపీ నియోజకవర్గంలో కనీసం 15 లక్షల ఓటర్లు ఉంటే..కేవలం ఓ 5 వేల మందిని కూడా ప్రశ్నించకుండానే సర్వే నివేదికలు తయారు చేస్తున్నారు. కనసీం 5వేల మందినైనా సర్వే చేస్తున్నా రా అంటే అదికూడా అనుమానమే. దీనిని పార్టీల గ్రూపుల్లో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నారు. సామాజిక మాధ్యమాలు విస్తరించిన వేళ..ప్రచారాలకు ప్రాధాన్యం పెరిగింది. మీడియా చానెల్స్, కేంద్ర ఇంటెలిజెన్స్ పేరుతో ఫేక్ సర్వేలూ వ్యాప్తి చేస్తున్నారు. ఇలాంటి వాటిని కట్టడి చేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం విఫలం అయ్యింది. సర్వేలపైనా కట్టడి చేయవలిసిందే. వాటిపై ఆంక్షలు ఉండాల్సిందే. లేకుంటే ప్రజల్లో ఓ రకమైన ఫోబియా సృష్టించే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే ప్రజలు ఎవరికి ఓటేస్తారో తెలియదు. ఎవరికి ఓటేయాలో ఆలోచించుకునే అవకాశం కూడా ఇవ్వకుండా..వారి అభిప్రాయాలను కూడా వీరే వెల్లడిస్తు న్నారు. ఎందుకంటే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో నిత్యం సర్వే రిపోర్టుల పేరుతో ప్రజల్లో ఓ రకమైన భావజాలం నింపే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ సర్వేలు ఎపుడు చేశారో, ఏ ప్రాంతాల్లో చేశారో, ఎంత మందితో మాట్లాడారో కూడా అర్థం కావటం లేదు. ఇలా చేయడం అనుకూల మైనా, ప్రతికూలమైనా ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్న భయంతో నేతలు తలలు పట్టుకుంటున్నారు. కేవలం 5 వేలలోపు మందితో మాట్లాడి ఫలానా నియోజకవర్గంలో ఫలానా పార్టీదే విజయం.. పలనా అభ్యర్థే గెలుస్తున్నాడంటూ సర్వే రిపోర్టులను సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. కొన్ని యూట్యూబ్ చానెళ్లు వీటిని ప్రసారం చేస్తూ పోటీ చేస్తున్న అభ్యర్థులకు కొత్త తలనొప్పులు తెస్తున్నాయి. ఇందులో నిజమెంతో..అబద్ధమెంతో..అభూతకల్పనలు ఇంకెంతో తెలియక నేతలు అయోమయం చెందుతున్నారు. కొన్ని సర్వే ఏజెన్సీలు రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఎన్నికల సమయంలో విడుదల చేస్తూ ఇస్తున్నాయి. ఇక ప్రముఖ మీడియా చానెల్ సర్వే రిపోర్ట్ అంటూ సోషల్ మీడియాలో పార్టీలకు చెందిన మీడియా బాధ్యులు కూడా ఫేక్ సర్వే రిపోర్ట్‌లను రెడీ చేసి సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ చానెల్స్ కు ఉన్న క్రెడిబిలిటీతో వీటిని పబ్లిక్ ను ఈజీగా నమ్మించవచ్చన్న ఉద్దేశంతో ఇలా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివన్నీ ఫేక్ అని తెలిసినా ఎన్‌ఇనకల సంఘం ఇప్పటి వరు వీటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంలో కనీసంగా 15లక్షలకుపైనే ఓటర్లు ఉన్నారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్ గిరిలో అయితే సుమారు 32 లక్షల ఓటర్లు ఉంటారు. యూత్, మహిళలు, కార్మికులు, రైతులు, వృద్ధులు, డైలీ వర్కర్లు, సెటిలర్స్, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వాళ్లు ఇలా ఎన్నో వర్గాల ఓటర్లు ఉండగా కేవలం 5వేల మంది శాంపిల్స్ తో సర్వే చేసి ఓటర్లు ఇలాగే జడ్జిమెంట్ ఇస్తున్నారని చెప్పటం ఎంతవరకు సబబు. ఇదంతా అభ్యర్థులను ప్రభావితం చేయడంతో పాటు, ఓటర్లను మాయలో పడేయమే అవుతుంది. ఇది కరెక్ట్ కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అన్ని వర్గాల ఓటర్లతో మాట్లాడకుండా, నియోజకవర్గంలో ఏం సమస్యలు ఉన్నాయి, గత ఎంపీలు ఏ సమస్యలు పరిష్కరించారో..కొత్తగా ప్రజలు ఎలాంటి పరిష్కారం కోరుకుంటున్నారో ఇందులో ప్రతిఫలించ డం లేదు. నేతలు ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అన్న ప్రశ్నలు లేకుండానే సర్వేలు వదులు తున్నారు. ప్రస్తుత సర్వే రిపోర్ట్‌లు చూస్తుంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం కొందరి మేలు కోసం చేస్తున్నా రన్న డొల్లతనం బయటపడుతోంది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి ఉదాహరణలు ఎన్నో బయటకు వచ్చాయి. పోటీ చేయని పార్టీ అభ్యర్థి గెలుస్తున్నాడని సర్వే రిపోర్ట్ లు ఇవ్వడంతో అందరూ అవాక్కయ్యారు. ఇలాంటి ఫేక్ సర్వేలు, విశ్వసనీయత లేని సర్వేల వల్ల న్యూస్ ఏజెన్సీలకు విలువ ఉండటం లేదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ పేరుతో కూడా ఫేక్ సర్వే రిపోర్ట్‌లు బయటకు వస్తున్నాయి. ఇక ఈ సర్వేలను ప్రముఖ న్యూస్ చానెల్స్ టెలికాస్ట్ చేసినట్లు కూడా వీడియోలు క్రియేట్ చేసి పార్టీల గ్రూప్ లలో సర్క్యులేట్ చేస్తున్నారు. దీంతో ఆయా చానెళ్ల యాజమాన్యాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం గట్టి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి సర్వేలపై ఆంక్షలు విధించాలి. ప్రజలను తప్పుదోవ పట్టించే సర్వేలను బయటకు రాకుండా కట్టడి చేయాలి. లేకుంటేప్రజాస్వామ్య భారంతలో వాటి వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్ని సార్లు ప్రతికూల ఫలితాలు కూడా రావచ్చు. ఈ ఎన్నికలకుముందే త్వరగా ఇలాంటి సర్వేలను నిషేధిస్తూ..ఎన్‌ఇనకల సంఘం నిర్ణయం తీసుకోవాలి. లేకుంటే ప్రమాదం ఎదర్కోక తప్పదు.

# నిరంకుశ బిజెపిని ఓడించాలి



మంగళగిరి:గెలిస్తే శాసనసభలో ప్రజా సమస్యల కోసం పోరాటం జరిగింది, ఓడితే రోడ్డుపై పోరాడాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సీపీఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రజాతంత్ర శక్తులు బలపరిచిన ఇండియా కూటమి తరపున సీపీఎం అభ్యర్థిగా జన్నా శివశంకరరావు నామినేషన్ సందర్భంగా సోమవారం మంగళగిరి పట్టణంలోని చిల్లపల్లి నాగేశ్వరావు కళ్యాణ మండపంలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షత వహించారు. రాఘవులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బిజెపి దేశంలో ఉన్న ఏ పార్టీని కూడా ప్రశాంతంగా ఉండనివ్వదని చీలికలు పేలికలను ప్రదర్శిస్తున్నాయి. మహారాష్ట్రలో శివసేనతో స్నేహం చేసి ఆ తర్వాత ఆ పార్టీని చీలికలు చేసిందని. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలో బిజెపికి మిత్రులుగా ఉంటూ మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న అన్ని విధానాలకు మద్దతు పలుకుతున్నాయని. ఈ పార్టీలతో బిజెపికి ఎప్పటికైనా శత్రుత్వం వస్తుంది. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి దాని మిత్రులను, వైసీపీని ఓడించాలని. అమరావతి రాజధానిగా కావాలి అంటే మంగళగిరి నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని. గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థి జంగాల అజరు కుమార్ కు, ఇతర ప్రాంతాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఉంది. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి, టిడిపిలకు రాష్ట్ర ప్రజల ఓట్లు అడిగే హక్కును అందించారు. చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాధాన్యత తగ్గటం దురదృష్టకరమన్నారు. 2014 సంవత్సరం ముందు గ్యాస్ రేటు రూ.400 ఉంటే అప్పట్లో రూ.25 కాంగ్రెస్ పాలకులు పెంచితే మోడీ, బిజెపి రోడ్లపై వచ్చి నిరసనలు తెలియజేసారు. నేడు గ్యాస్ రూ.1000కు చేరుకుంది. నిత్యావసర వస్తువుల ధరలు మొత్తంగా అమాంతం పెరిగాయి. మోడీ ప్రభుత్వం రూ.65 లక్షల కోట్లు అప్పులు చేసింది. సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు పి.మధు మాట్లాడుతూ ఎమర్జెన్సీ కన్నా మోడీలో నిర్బంధం పెరిగిపోయింది. ఎన్నికల సమయంలో ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేసి నిరూపణ కాకముందే జైలుకు పంపించిన ఘనత మోడీకి దక్కింది. రాష్ట్రంలోని మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉన్న టిడిపి, వైసిపి పార్టీలు ఎదిరించి మాట్లాడలేని స్థితిలో ఉన్నాయి. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మోడీ విధానాలకు మద్దతు ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాలన్నింటిని బలపరుస్తూ రాష్ట్రంలో అమలు చేయడానికి పూనుకుందని. రైతులకు నష్టం వాటిల్లింది. ఎన్నికల బాండ్లు పెద్ద కుంభకోణమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.శామ్యూల్ మాట్లాడుతూ ప్రజలకు అండదండలుగా ఉంటే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలని సూచించారు. అందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేస్తారు. తాడేపల్లి మండలంలో అనేక సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు చేసిన కృషి మరువలేమన్నారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న జన్నా శివశంకరరావు, పార్లమెంటుకు పోటీ చేస్తున్న జంగాల అజరు కుమార్‌ను గెలిపించాలని నిర్ణయించారు.సీపీఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జన్నా శివశంకరరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని మంగళగిరి కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు పెంచబడ్డాయి. ఇండియా అధికారంలోకి వస్తే ఆస్తి పన్ను తగ్గిస్తామన్నారు. చెత్త పన్ను రద్దు చేస్తామన్నారు. ఇంకా ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కఅష్ణయ్య, ఎం.సూర్యారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చంగయ్య, వై.నేతాజీ, ఎన్ భవన్నారాయణ, కె.నళినీకాంత్, ఈమని అప్పారావు, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య , వై.వెంకటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, ఏం పకీరియా, పి.బాలకృష్ణ, బి కోటేశ్వరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే కష్ణ చౌదరి, కంటేటి జీవన్ సాగర్, కే రాధిక, సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు కె ఉమామహేశ్వరరావు, పి.మురళీకృష్ణ, ఎస్.వెంకట్రావు, స్థానిక నాయకులు స్థానిక సిపిఎం నాయకులు వివి జవహర్‌లాల్, వీ రాణి, సిపిఎం పట్టణ కార్యదర్శి బి వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి డి వెంకట్ రెడ్డి, ఐద్వా నాయకురాలు డి శ్రీనివాస్ కుమారి, మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, రూరల్ కార్యదర్శి ఎం జ్యోతిబాస్, తాడేపల్లి మండలం సిపిఎం సీనియర్ నాయకులు కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, ఆవాజ్ కార్యదర్శి ఎంఏ చిస్తీ, సిపిఐ నాయకులు పి నాగేశ్వరరావు, మైనార్టీ నాయకులు ఎండి యూసుఫ్, సిఐటియు నాయకులు ఆర్ వి నరసింహారావు, నిమ్మగడ్డ బాల ప్రకాష్, నన్నపనేని శివాజీ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఏ మురళీకఅష్ణ పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు. కాగా మంగళగిరి సిపిఎం అభ్యర్థి జన్నా శివశంకరరావుకు డిపాజిట్ రూ.10వేలు ఆటో యూనియన్ నాయకులు టి.శ్రీరాములు అందించారు.ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు. కాగా మంగళగిరి సిపిఎం అభ్యర్థి జన్నా శివశంకరరావుకు డిపాజిట్ రూ.10వేలు ఆటో యూనియన్ నాయకులు టి.శ్రీరాములు అందించారు.ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు. కాగా మంగళగిరి సిపిఎం అభ్యర్థి జన్నా శివశంకరరావుకు డిపాజిట్ రూ.10వేలు ఆటో యూనియన్ నాయకులు టి.శ్రీరాములు అందించారు.

# బీజేపీ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతపై కేసు

హైదరాబాద్,హైదరాబాద్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతపై కేసు నమోదైంది. ప్రచారంలో ఓ వర్గం మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించారంటూ 'ఫస్ట్ లాన్సర్' సంస్థకు చెందిన ఇమ్రాన్ షేక్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బేగంబజార్ పోలీసులు తెలిపారు. 'ఈనెల 17న సిద్ధి అంబర్ బజార్ వద్ద మాధవీలత ఓ మసీదుపై బాణం ఎక్కుపెట్టి వదులుతున్నట్లు అభినయించారు. ఇది ముస్లింల మనోభావాలను దెబ్బతీయడమే'నని ఇమ్రాన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

# పవన్ కళ్యాణ్‌కు పిచ్చి ముదరింది

భీమవరం,జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు పిచ్చి బాగా ముదిరినట్లు కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పవన్ వాడుతున్న భాష, రెచ్చిపోవడం పిచ్చికి సంబంధించిన లక్షణమని ఎద్దేవా చేశారు. భీమవరం సభలో పవన్ వ్యాఖ్యలకు సోమవారం ప్రెస్‌మీట్‌లో గ్రంధి కౌంటర్ ఇచ్చారు. 'పవన్ కల్యాణ్ ఆకు రౌడీలా మాట్లాడుతున్నాడు. పవన్‌కు పిచ్చి బాగా ముదిరిపోయింది. ఆయన మానసిక స్థితి బాగోలేదు. చిరంజీవి ముందు పవన్ కల్యాణ్‌ను ఆసుపత్రిలో చూపించాలి. పవన్ వాడుతున్న భాష, రెచ్చిపోవడం పిచ్చికి సంబంధించిన లక్షణం. పవన్‌ను రాజకీయాల విలువలు లేవు. ఊసరవెల్లిలాగా పవన్ ఎప్పటికప్పుడు రంగులు మారుస్తున్నాడు. ఎప్పుడు ఏం మాట్లాడతాడో ఆయనకే తెలియదు. గతంలో తనను తిట్టిన వ్యక్తికే ఇప్పుడు టికెట్ ఇచ్చారు. తల్లిని తిట్టిన వ్యక్తులతో అంటకాగుత్న వ్యక్తి పవన్. ఆయన గురించి స్పందించడం కూడా వేస్ట్ అని విమర్శలు చేశారు. చిరంజీవి సైతం తనను నమ్మిన వాళ్లను ముంచేసి తన ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌కు అమ్మేశారు. కేంద్ర మంత్రి పదవి కోసమే ఇదంతా చేశారు. చిరంజీవి పక్కా కమర్షియల్. ఇప్పుడు తన సినిమా ప్రమోషన్ కోసం పవన్ కు మద్దతిస్తున్నారు. అయితే.. పార్టీని హోల్‌సేల్ గా టిడిపి కి అమ్మితే ఒక్కసారి మాత్రమే డబ్బులొస్తాయి. ప్రతీ ఎలక్షన్స్ ఒకసారి అమ్మితే ప్రతిసారి వస్తాయి.. ఇదే పవన్ ఇప్పుడు చేస్తున్న వ్యాపారం.

# ఫండ్స్ కొట్టేశారు..

గోదావరిఖని: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి కౌశల్ కేంద్ర (పీఎంకేకే) పథకంలో అక్రమాలు జరిగాయని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. దీనికి సంబంధించి నకిలీ వేలిముద్రల ద్వారా అవకతవకలకు పాల్పడిన అల్టిమేట్ ఎనర్జి రీసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులను అరెస్టు చేసినట్టు తెలిపారు. సోమవారం కమిషనరేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన మల్లికార్జున్, నర్సంపేటకు చెందిన సలీం జాఫర్, వెంకటేశ్, మంచిర్యాలకు చెందిన దేవేందర్ కలిసి నకిలీ వేలిముద్రల ద్వారా అక్రమాలకు పాల్పడడంతో అరెస్టు చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పీఎంకేకే పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించనున్నట్టు తెలిపారు. ఈ స్కీమ్‌ను అల్టిమేట్ ఎనర్జి రీసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ భోపాల్ కేంద్రంగా నిర్వహిస్తోందని, దేశంలోని నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ పెంచేలా దీనికి బాధ్యతలు అప్పగించారన్నారు. సంస్థకు సంబంధించి తెలంగాణలో హైదరాబాద్ కేంద్రంగా కార్యాలయం ఏర్పాటు చేయగా, భోపాల్‌లో హెడ్ ఆఫీసర్ ఆర్గనైజర్‌గా సాహిల్ వలీ, హైదరాబాద్‌లోని మధురానగర్ కార్యాలయు ఆఫీస్ ఇన్‌చార్జిగా ఆవునూరి శ్రీనివాస్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మంచిర్యాల, హుజుర్‌నగర్, జనగామలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. మంచిర్యాలలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్లికార్జున్ పని చేస్తుండగా, 2020 నుంచి ఏడాదికి 320 మందికి ప్రతి సెంటర్‌లో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తున్నారన్నారు.

అటెండెన్స్ ఆధారంగా..

యువతకు కోర్సులలో ట్రైనింగ్ కల్పించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కొక యువకునికి రూ.13వేల చొప్పున నిధులు మంజూరు చేయగా, ఈ ఏడాది నుండి 720 మందికి పెంచి, ఒక్కో యువకునికి ట్రైనింగ్ కోసం 3వేల రూపాయల చొప్పున కేటాయించిందన్నారు. కోర్సులకు హాజరయ్యే అభ్యర్థుల అటెండెన్స్ ఆధారంగా మాత్రమే నిధులు కేటాయిస్తారని, మంచిర్యాల సెంటర్‌లో ఈ ఏడాది 300అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఇందులో రోజు సగటున 50మంది యువకులే హాజరవుతుండడంతో సంస్థకు హాజరు శాతం ప్రకారం తక్కువ నిధులు వస్తున్నాయని, దీంతో సంస్థకు రాబడి తక్కువ కావడంతో హెడ్ ఆఫీస్ నిర్వాహకుడు సాహిల్ వలి, హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ ఆవునురి శ్రీనివాస్ ఆదేశాలతో మంచిర్యాల సెంటర్ ఇంచార్జ్ మల్లికార్జున్ తనకు పరిచయస్థుడైనా నర్సంపేటకు చెందిన విజయ్ అనే వ్యక్తి సూచనలతో నర్సంపేటకు చెందిన సలీం జాఫర్, వెంకటేశ్వర్లు సహాయంతో 250 మంది అభ్యర్థుల నకిలీ వేలి ముద్రలను తయారు చేసి గైర్హాజరైన అభ్యర్థుల అటెండెన్స్‌ను ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా బయోమెట్రిక్ మిషన్‌లో నమోదు చేస్తున్నారు.

రంగంలోకి టాస్క్‌ఫోర్స్..

ఎవరూ రాకున్నా అభ్యర్థులంతా హాజరైనట్లు రిపోర్ట్స్ ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులను కాజేస్తున్నారన్నారు. ఈ స్కామ్ గురించి సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ వారిని రంగంలోకి దింపి మంచిర్యాలలో నిర్వహిస్తున్న సెంటర్‌లో ఆఫీస్ ఇంచార్జ్ గా వున్న దేవేందర్ ను విచారించడంతో స్కామ్ వెలుగులోకి వచ్చిందన్నారు. డీసీపీని విచారణకు ఆదేశించడంతో మంచిర్యాల పోలీస్‌లు దేవేందర్‌ను పట్టు–కొని ఆఫీస్‌లో వున్న ఫేక్ ఫింగర్ ప్రింట్స్, ఆఫీస్ రికార్డ్స్ ను జప్తు చేసి కేసు నమోదు చేశామన్నారు. విచారణ చేపట్టిన మంచిర్యాల పోలీస్‌లు హైదరాబాద్‌కు చెందిన మల్లికార్జున్ ను, నర్సంపేటకు చెందిన సలీం జాఫర్‌ను, వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని వారివద్దనుండి ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారు చేయుటకు ఉపయోగించే సామాగ్రి ని రికవరీ చేశారన్నారు.స్కామ్‌లో ప్రధాన సూత్రదారులైన భోపాల్‌కు చెందిన సాహిల్, హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్‌లను అరెస్ట్ చేయాల్సి ఉందని సీపీ స్పష్టం చెశారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి నేతలవి రెచ్చగొట్టే వ్యాఖ్యలు

ఒంగోలు, టీడీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఒంగోలు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాస్. మండిపడ్డారు. అలాంటి నైజం మానుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో రెచ్చగొట్టే ధోరణి మంచిదికాదని హితవు పలికారు. కాగా, ఒంగోలు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా బాలినేని శ్రీనివాస్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం, బాలినేని మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు అధికారంలోకి వస్తే పథకాలు రావని భావన ప్రజల్లో ఉంది. చంద్రబాబు 600 హామీలిచ్చారు. ప్రజలను మోసం చేశారు. ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా ఎన్నికలు జరపాలి. టీడీపీ నేతలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తున్నారు. అలాంటి నైజం మానుకోవాలి. ప్రజస్వామ్యంలో రెచ్చగొట్టే ధోరణి మంచిది కాదు. ఒంగోలులో ఆరోసారి గెలిచి.. సిక్సర్ కొడతాను. ఒంగోలుకు ప్రతీరోజు మంచి నీరు అందిస్తాను. అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మిస్తాను. చెప్పిన మాట ప్రకారం ఇంటి పట్టాలు ఇచ్చాను. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదే నెలల్లోనే ఇళ్లు కట్టిస్తాను. ఒంగోలును సుందర నగరంగా తీర్చుదిద్దుతాను' అని కామెంట్స్ చేశారు.

# చిత్ర పౌర్ణమి సందర్భంగా భారీ ఏర్పాట్లు

చెన్నై, ఈ నెల 23వ తేదీ పౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలైలో గిరిప్రదక్షిణకు భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే, అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 25 లక్షల మంది భక్తులు రావొచ్చని జిల్లా యంత్రాంగంతో పాటు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా తిరువణ్ణామలైకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భారీ సంఖ్యలో ప్రత్యేక బస్సులు నడిపేలా రవాణాశాఖ దృష్టిసారించింది. ముఖ్యంగా, రాజగోపురం ప్రవేశద్వారం నుంచి ఆలయంలోకి అడుగుపెట్టే భక్తులకు ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం కూడా ఏర్పాటుచేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు. గిరిప్రదక్షిణ చేసేందుకు 23వ తేదీ వేకువజామున 4.16 నుంచి 24వ తేదీన తెల్లవారుజామున 5.47 గంటల వరకు శుభ సమయమని ఆలయ అధికారులు తెలిపారు. అయితే, 23వ తేదీ మంగళవారం పగటిపూట గిరి ప్రదక్షిణ చేసే భక్తులు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, గిరిప్రదక్షిణ సాగే 14 కిలోమీటర్ల కొండ చుట్టూ గుర్తింపు కార్డులు, ముందస్తు అనుమతి పొందిన వారే అన్నదానాలు చేయాలని ఆయన కోరారు. 23వ తేదీ చిత్ర పౌర్ణమి కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 1200 బస్సులు నడిపేలా రవాణా శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం తిరువణ్ణామలై పట్టణంలో 9 తాత్కాలిక బస్టాండ్లను ఏర్పాటు చేశారు. చెన్నై నుంచి తిరువణ్ణామలె వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్సులను దిండివనం బైపాస్ రోడ్డులో పార్కింగ్ చేసేలా ఏర్పాట్లుచేశారు. సేలం, తిరుపత్తూరు, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల బస్సులు చెంగం రోడ్డులో పార్కింగ్ చేసేలా, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే బస్సులు వేంగికాల అన్నా జంక్షన్ వద్ద పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే, చెన్నై, వేలూరు, విల్లుపురం ప్రాంతాల నుంచి తిరువణ్ణామలైకు నడిపే ప్రత్యేక రైళ్ళ వివరాలను సోమవారం ప్రకటించనున్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ఆటోల సహా ఇతర వాహనాలను అనుమతించరని పోలీసులు తెలిపారు. దివ్యాంగులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అధికారులు వెల్లడించారు.

# రాజకీయ లెక్క తేల్చుకోనున్న మెగా ఫ్యామిలీ ?

హైదరాబాద్,మెగాస్టార్ ఈ పేరు కంటే గొప్ప బిరుదులు ఏవీ లేవని అనేకసార్లు చిరంజీవే పబ్లిక్ ఫంక్షన్లలో చెప్పారు. నిజంగా అదే నిజం. చిరంజీవి స్వయం కృషితో ఎదిగిన నటుడు. చిన్న పాత్రల నుంచి తన టాలెంట్ చూపించుకుని ఈ రోజున ఆయన టాలీవుడ్ కి పెద్ద దిక్కు అయ్యారు అంతే కాదు సౌతిండియాలో సూపర్ స్టార్ రజనీకాంత్ తో సరిసమానమైన ఇమేజ్ ఉన్న నేత. భారతీయ నటవర్గంలో చిరంజీవికి ఒక పేజి కచ్చితంగా ఉంటుంది.అలాంటి చిరంజీవికి సినీ రంగంలో ఉన్న గౌరవ మర్యాదలు ఎక్కడా దొరకవు. ఆయన రారాజుగా ఉన్నారు. అంతే కాదు తన తరువాత వారసులను కూడా అధిక సంఖ్యలో తీసుకుని వచ్చారు. వారంతా జనం మెప్పు పొందారు. చిరంజీవి కుటుంబంలో స్టార్లు మెగా స్టార్లు కూడా ఎంతోమంది ఉన్నారు.అలాంటి చిరంజీవి కుటుంబంలో ముందు తరాలకు కూడా హీరోలు తయారు అవుతున్నారు. మరో నాలుగేళ్లలో చిరంజీవి సినీ రంగంలోకి ప్రవేశించి యాభై ఏళ్ళు పూర్తి అవుతాయి. ఆ స్వర్ణోత్సవ సంబరాలు చేసుకోవాల్సి ఉంది. మరిన్ని దశాబ్దాలు ఏలే సత్తా ఉన్న నటులూ మెగా కాంపౌండ్ లో ఉన్నారు. ఇక పౌర పురస్కారాలు చూస్తే చిరంజీవిని వరించి వచ్చాయి. పద్మ భూషణ్, పద్మ విభూషణ్ ఆయనకు దక్కిన గొప్ప బిరుదులు.ఇక ఆయన తమ్ముడు పవన్ కళ్యాణ్ కూడా సూపర్ స్టార్ డం ఉన్న నటుడు. తెలుగు సినిమా రంగంలో ఈజీగా వంద కోట్లని పై దాటి ఒక ప్రాంతీయ చిత్రం వసూల్ చేయగల సత్తా కలిగిన నటులలో పవన్ కూడా ఒకరు. అలాగే రాం చరణ్ అదే కుటుంబంలో మెగా పవర్ స్టార్ గా ఉంటున్నారు. మరి ఇంతమంది హీరోలు ఉండగా ఇంత చక్కని ఆదరణ గౌరవం ఉండగా మెగా ఫ్యామిలీ రాజకీయాల వైపు ఎందుకు చూస్తోంది అన్నది ఒక ప్రశ్న.నిజానికి ఒక రంగంలో నంబన్ వన్ అయితే రెండవ రంగంలోనూ అవాలని ఏమీ లేదు. కానీ ఎందుకో చిరంజీవికి రాజకీయాల మీద ఆసక్తి ఉందా లేక కలిగించారా తెలియదు కానీ 2008లో ఆయన ప్రజారాజ్యం పార్టీని పెట్టారు. ఆయన చరిష్మా ఎన్టీయార్ కి సరితూగేదే. ఆయన కచ్చితంగా సీఎం అయ్యే క్యాండిడేట్. కానీ పార్టీ పెట్టిన టైం టైమింగ్ తప్పు కావడంతోనే ఆయన దెబ్బ తిన్నారు అయినా డెబ్భై లక్షలకు పైగా ఓట్లు అలాగే 18 సీట్లు రావడం గొప్ప విషయమే.ఇక్కడ మరో తప్పు జరిగింది. తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయకుండా ఉండి ఉంటే 2014 నాటికి ప్రజారాజ్యానికి మంచి ఫ్యూచర్ ఉండేదని అంతా చెబుతారు. కానీ అలా జరగలేదు. దాంతోనే జనసేన పెట్టారు పవన్ కళ్యాణ్ అని కూడా అంటారు ఇక జనసేన ప్రస్థానం పదేళ్ళుగా అంతా చూస్తున్నదే. 2014 నాటి పొలిటికల్ వాక్యూమ్ అయితే 2019 లో లేదు. అప్పటికే విభజన ఏపీలో టీడీపీ వైసీపీ అని రెండు పార్టీలు స్థిరపడిపోయాయి.మూడవ పార్టీకి చాన్స్ రావడం అంటే ఈ రెండు పార్టీలలో ఏదో ఒకటి బలహీనం కావాలి. అందుకే జనసేనాని కూడా పొత్తుల ఎత్తులతో ముందుకు సాగుతున్నారు. ఇవన్నీ పక్కన పెడితే రాజకీయంగా మెగా ఫ్యామిలీ 2024లో ఏదో తేల్చుకోవాలనే చూస్తోంది అని అంటున్నారు. అందుకే నాగబాబు పవన్ వెంట ఉన్నారు. చిరంజీవి అయితే కూటమికి మద్దతు ప్రకటించారు. పవన్ కళ్యాణ్ అయితే కచ్చితంగా టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందని అంటున్నారు.ఈసారి టీడీపీ గెలిస్తే వైసీపీ బలహీనం అవుతుందని ఆ పొలిటికల్ వాక్యూమ్ లోకి జనసేన వెళ్లవచ్చు అన్న ఆలోచనలు ఏవో పవన్ కి ఉన్నట్లు ఉన్నాయని చెబుతారు. వాటి సాధ్యాసాధ్యాలు వేరే స్టోరీ. అవి అవుతాయా లేదా అంటే రాజకీయం అంటేనే నిరంతర మార్పు అలా జరుగుతుందా అంటే చెప్పలేని పరిస్థితి ఉంది.ఇవన్నీ పక్కన పెడితే సినిమాలు చేసుకుంటూ రారాజులుగా ఉండే మెగా ఫ్యామిలీ ఎందుకు రాజకీయాల విషయంలో సీరియస్ గా ఉంది అన్నదే ఇక్కడ ప్రశ్న. 2009 నుంచి మెగా కుటుంబం రాజకీయాల్లో ఉంటోంది. 2024 నాటికి లాజికల్ గా ఏదైనా సక్సెస్ దొరికితే ఆ కుటుంబం పదిహేనేళ్ళుగా సాగిస్తున్న స్ట్రగుల్ కి జవాబు దొరుకుతుంది. టీడీపీ కూటమి గెలిస్తే అది జరుగుతుంది. లేకపోతే ఏమిటి అన్నది కూడా ప్రశ్నగా ఉంది. %రి%ఇక ఈ సంగతి ఇలా ఉంటే మెగా ఫ్యామిలీ పొలిటికల్ గా హర్ట్ అయింది అనే అంటున్నారు. అశేష విశేషమైన జనాభిమానం ఆ ఫ్యామిలీ సొంతం దానికి తోడు బలమైన సామాజిక వర్గం కూడా అండగా ఉంది. ఇన్ని ఉండి తాము ఎందుకు రాజకీయ పరమ పథ సోపానం అధిరోహించలేకపోతున్నామన దాని నుంచే మెగా ఫ్యామిలీ లో ఈ పొలిటికల్ స్ట్రగుల్ మొదలైంది అని అంటున్నారు.సినిమాల్లో సూపర్ హిట్లు ఉన్నాయి. పొలిటికల్ గా ఎందుకు లేవు అన్నదే వేద గానూ ఉంది. చెప్పాలంటే మెగాస్టార్ చిరంజీవి పాలకొల్లులో ఓటమి పాలు అయ్యారు. నాగబాబు నర్సాపురం ఎంపీగా ఓడిపోయారు. అదే విధంగా పవన్ భీమవరం, గాజువాకలలో ఓటమి పాలు అయ్యారు. ఈ ఓటమి నుంచి గెలుపు స్వాంతనను పొందాలని రాజకీయంగానూ హీరోలుగా ఉండాలని ఆ ఫ్యామిలీ తపిస్తోంది.ఇదంతా మంచిదే. పట్టుదల ఉండాలి. రాజకీయంగా తేల్చుకోవాలన్న తపన ఉండాలి. ఇపుడు అదే జరుగుతోంది కూడా. కానీ రాజకీయాల్లో ఏ లెక్కలూ కొలమానాలకి అందని వ్యవహారాలు ఉంటాయి. ఆలిండియా సూపర్ స్టార్ అమితాబ్ ని ఓడించిన ఓటర్లు ఉన్న దేశం ఇది. ఆయన కంటే అత్యధిక ప్రజాదరణ ఉన్న నటుడు దేశంలో ఎవరూ లేరు.

# మోదీ పదేళ్ల పాలనలో చదువులు.. చట్టుబండలు!

న్యూఢిల్లీ : 2014లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు అరచేతిలో చంద్రుడిని చూపించారు. విద్యారంగంలో అందరికీ సమానావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేకించి బాలికల విద్యపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. లోటును పూడ్చేలా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయుల, పరిశోధకుల నియామకాలు చేపడతామని చెప్పారు. విద్యారంగానికి జీడీపీలో ఆరు శాతాన్ని కేటాయిస్తామని ప్రగల్భాలు పలికారు. కానీ.. పదేళ్ల మోదీ పాలనలో ఇవేవీ జరుగకపోగా.. పాఠపుస్తకాలను ప్రత్యేకించి చరిత్ర, రాజనీతి శాస్త్రాలను సమూలంగా మార్చివేసి, వాటిలో హిందూత్వ భావనలు చొప్పించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారని, విద్యావకాశాలను ప్రత్యేకించి బడుగు వర్గాలకు దూరం చేశారని పౌర సమాజ సంఘాలు, సంస్థలు, ప్రజా ఉద్యమ ప్రతినిధులతో కూడిన ఫైనాన్షియల్ ఎక్కౌంటబిలిటీ నెట్‌వర్క్ ఇండియా (ఎఫ్ఏఎన్ ఇండియా) పేర్కొన్నది. ఈ మేరకు ఎడ్యుకేషన్ రిపోర్ట్‌కార్డ్ %-% 2014-24 పేరిట ఒక నివేదికను విడుదల చేసింది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020కి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను పెద్ద ఎత్తున కన్సాలిడేట్ (పాఠశాలలను కలిపివేయడం) చేశారని, దానితో చదువుకునే హక్కు చట్టం ప్రాథమిక స్ఫూర్తి మంటగలిసి పోయిందని నివేదిక తెలిపింది.

భారీగా స్కూళ్ల మూత

'ఒక్క 2023లోనే దేశవ్యాప్తంగా నాలుగువేల స్కూళ్లను కలిపేశారు. దీంతో అనేక మంది విద్యార్థులు ప్రభావితమయ్యారు. రెండు లక్షల మంది విద్యార్థులను ప్రభావితం చేసేలా మహారాష్ట్ర స్కూళ్ల విలీనాన్ని ప్రకటించింది. ఒడిశా 7,478 పాఠశాలలను మూసివేసింది. మధ్యప్రదేశ్ దాదాపు 35వేల స్కూళ్ల విలీనం చేసి 16వేల స్కూళ్లు మాత్రమే ఉంచేలా ప్రతిపాదన చేసింది. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి చర్యలతో పిల్లలకు చదువు దూరమవుతుంది. అంతేకాకుండా విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తుంది' అని నివేదిక పేర్కొన్నది. మోదీ ప్రభుత్వం విద్యాభ్యాసానికి అవకాశాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చింది. కానీ.. వాస్తవంలో 2018-19 నుంచి 2021-22 మధ్యకాలంలో పాఠశాలలు 15,51,000 నుంచి 14,89,115కు తగ్గిపోయాయి. అంటే 61,885 స్కూళ్లు మూతపడ్డాయి. ఇందులోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలే 61,361 ఉన్నాయి.పెద్ద సంఖ్యలో ప్రైవేటు స్కూళ్లు వెలుస్తుండటం కూడా ప్రభుత్వ పాఠశాలలు మూతపడటానికి ఒక కారణం. దీనితో అట్టడుగు వర్గాల వారి పిల్లలకు విద్యావకాశాలు ప్రశ్నార్థకంగా మారాయి. 2014-15లో దేశవ్యాప్తంగా 11,07,118 ప్రభుత్వ స్కూళ్లు, 83,402 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు ఉండేవి. 2021-22 నాటికి ఈ సంఖ్య 10,22,386, 82,480కు పడిపోయింది. అదే సమయంలో ప్రైవేటు పాఠశాలల సంఖ్య 2014-15లో 2,88,164 నుంచి 2021-22 నాటికి 3,35,844 చేరాయి. అంటే.. ఏకంగా 47,680 ప్రైవేటు స్కూళ్లు కొత్తగా పుట్టుకొచ్చాయి.

లక్షల్లో ఉపాధ్యాయ ఖాళీలు

దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరతకు సంబంధించి పార్లమెంటరీ స్థాయీ సంఘం నివేదికను ఎఫ్ఏఎన్-ఇండియా నివేదికను ఉటంకించింది. దాని ప్రకారం.. రాష్ట్ర స్థాయిలో మొత్తం 62.71 లక్షల పోస్టులకు గాను పది లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పరీక్షలు రాసి, నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులు ఈ కారణంగానే ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతున్నారని ఎఫ్ఏఎన్ నివేదిక పేర్కొన్నది.

క్షీణించిన స్థూల నమోదు నిష్పత్తి

స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) ప్రాథమిక విద్య నుంచి హయ్యర్ సెకండరీ వరకూ అన్ని స్థాయిల్లో క్షీణిస్తున్నదని ఎఫ్ఏఎన్ ఇండియా రిపోర్ట్ కార్డ్ పేర్కొంటున్నది. నమోదు నిష్పత్తి ప్రాథమిక స్థాయిలో 103.39 నుంచి హయ్యర్ సెకండరీ స్థాయిలో 57.56కు పడిపోయిందని తెలిపింది. ఇందులో తీవ్రంగా నష్టపోయింది అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మైనార్టీలేనని పేర్కొన్నది.ఎస్సీల విషయంలో నమోదు నిష్పత్తి ప్రాథమిక స్థాయిలో 113.1 నుంచి సెకండరీ స్థాయిలో 84.91, హయ్యర్ సెకండరీ స్థాయిలో 61.49కి పడిపోయిందని ఎఫ్ఏఎన్ నివేదిక పేర్కొన్నది. మరోవైపు ఎస్టీల స్థూల నమోదు నిష్పత్తి ప్రాథమిక స్థాయిలో 106.5 నుంచి సెకండరీ స్థాయిలో 78.06కు,



హయ్యర్ సెకండరీ స్థాయిలో 52.02కు పడిపోయిందని రిపోర్ట్ కార్డ్ వెల్లడించింది.

ఉపకార వేతనాలకు బ్రేక్

2022లో ఒక నుంచి ఎనిమిదో తరగతి వరకు చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలను 2022-23 విద్యా సంవత్సరంలో నిలిపివేశారని తెలిపింది. అంతేకాదు.. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో సైతం ఈ వర్గాలకు వివిధ రకాల ఉపకారవేతనాలు నిలిపివేశారు.

ఉదాహరణకు 2022లో మైనార్టీ వర్గాల్లో ఎంఫిల్, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యాభాసానికి ఎంతగానో సహకరించే మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్స్ ఫర్ మైనార్టీస్‌ను మోదీ ప్రభుత్వం ఆపివేసింది. ప్రతిభ ఆధారంగా వివిధ రకాల ప్రొఫెషనల్, టెక్నికల్ కోర్సులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు ఉద్దేశించిన బడ్జెట్ కేటాయింపులను గణనీయంగా తగ్గించేశారు. 2013-14లో అది 243 కోట్లు ఉంటే.. 2024-25 నాటికి 33.80 కోట్లకు కుదించారని నివేదిక పేర్కొన్నది. ఉన్నత విద్యారంగంలో దుస్థితిని వివరిస్తూ.. లోక్‌సభలో ప్రభుత్వం ఇచ్చిన ఒక సమాధానాన్ని ఎఫ్ఏఎన్ ఇండియా నివేదిక ప్రస్తావించింది. ఆ సమాధానం ప్రకారం.. దేశవ్యాప్తంగా 45 కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో 32 శాతం, ఐఐటీల్లో 40 శాతం, ఐఐఎంలలో 31.6 శాతం టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యారంగంపై కేటాయింపులు పెంచుతామని మోదీ చేసినవాగ్దానాల డొల్లతనాన్ని చాటిన ఎఫ్ఏఎన్ నివేదిక.. పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖకు 2013-14 బడ్జెట్‌లో 3.16 శాతం కేటాయింపులు ఉంటే.. 2024-25 నాటికి దాన్ని 1.53 శాతానికి కుదించారని తెలిపింది.

విద్యారంగానికి తగ్గిపోయిన కేటాయింపులు

'ఉన్నత విద్యారంగానికి కూడా కేటాయింపులు దారుణంగా తగ్గిపోయాయి. 2013-14లో 1.6 శాతం ఉంటే.. 2024-25 బడ్జెట్‌లో దాన్ని 1 శాతానికి పరిమితం చేశారు' అని నివేదిక పేర్కొన్నది.ఇక ఈ పదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసిందేమన్నా ఉన్నదీ అంటే అది విద్యారంగాన్ని కాషాయీకరించడమేనని ఎఫ్ఏఎన్ నివేదిక స్పష్టం చేసింది. మహాత్మా గాంధీ హత్యలో హిందూత్వ సంస్థల పాత్ర, ఆరెస్సెస్‌పై నిషేధం విధింపు, 2002లో గుజరాత్ మత ఘర్షణలు, వంటి అనేక చారిత్రక వాస్తవాలను ఎన్సీఈఆర్టీ పాఠ్యాంశాల నుంచి మోదీ సర్కార్ తొలగించిందని నివేదిక పేర్కొన్నది.

గత ఏడాది 2023లో పాఠ్యపుస్తకాల అభివృద్ధి కమిటీలో ఉన్న దాదాపు 33 మంది విద్యావేత్తలు ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ దినేశ్ సక్లానీకి ఒక లేఖ రాస్తూ.. ప్రస్తుత పాఠ్య పుస్తకాల నుంచి తమ పేర్లను తొలగించాలని డిమాండ్ చేయడం గమనార్హం. 'హేతుబద్ధీకరించిన' రాజనీతి శాస్త్రం పాఠ్యపుస్తకాలతో తమకు సంబంధం లేదని ప్రముఖ రాజకీయ శాస్త్రవేత్త యోగేంద్రయాదవ్, సుహాస్ పాల్‌శిఖర్ ప్రకటించిన కొద్ది రోజులకే సదరు విద్యావేత్తలు లేఖ రాయడం గమనార్హం.

విద్యా కాషాయీకరణపైనే దృష్టి

'మొఘల్ చక్రవర్తుల కాలం, గతకాలపు ముస్లిం రాజుల పాలనకు సంబంధించిన అంశాలను గణనీయంగా తగ్గించి వేశారు. ఆరు నుంచి 12 వ తరగతి పొలిటికల్ సైన్స్ పుస్తకాల్లో నర్మదా బచావ్ ఆందోళన్ సహా పలు కీలక అంశాలపై సాగిన నిరసనలకు సంబంధించిన మూడు అధ్యాయాలను తొలగించివేశారు. కుల వివక్షపై అంశాలు, దళిత కార్యకర్తలు, కవులు రాసిన అంశాలు, మత సామరస్యానికి సంబంధించిన అంశాలను తొలగించారు' అని ఎఫ్ఏఎన్ ఇండియా నివేదిక వెల్లడించింది.

# రోజా హ్యాట్రిక్‌కు 'అసమ్మతి' సెగ



తిరుపతి : రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని సవాల్ చేస్తున్నారు. అయితే సొంత పార్టీ వైసిపిలోనే ఆమెకు గత నాలుగేళ్లుగా అసమ్మతి సెగ వెంటాడుతూనే ఉంది. నగరి మున్సిపల్ ఎన్నికల్లో మొదలైన విభేదాలు అసెంబ్లీ ఎన్నికల నాటికి తారాస్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం రోజా నామినేషన్ సందర్భంగా నగరి వినాయకస్వామి వద్ద పూజలు చేశారు. అయితే కీలక నేతలు ఎవరూ ఆమె వెంట లేకపోవడం చర్చగా మారింది. సొంత గూటిలో వాళ్లు వెంట లేకుండా, కర్నూలు జిల్లా నందికొట్కూరుకు చెందిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఈ పేరును నమోదు చేయండి.

రెండు ఎన్నికల్లోనూ స్వల్ప మెజార్టీనే

2014, 2019 ఎన్నికల్లో రోజా స్వల్ప మెజార్టీతోనే గట్టెక్కారు. 2014లో మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడుతో తలపడ్డారు. 871 ఓట్ల తేడాతో హమ్మయ్య అని బయటపడ్డారు. 2019లో ముద్దుకృష్ణమనాయుడు తనయుడు గాలి భానుప్రకాష్‌రెడ్డిపై పోటీచేసి 2,007 ఓట్లు తేడాతో గెలుపొందారు. వైసిపి అధికారంలోకి రావడంతో రోజా దశ తిరిగింది. ఎపిఐఐసి ఛైర్మన్‌గానూ, క్రీడా, క్రీడా టూరిజం శాఖ మంత్రిగానూ పనిచేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఇండియా వేదిక నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి బరిలో ఉన్నారు. అతనికి బంధువర్గం నగరి, పుత్తూరులో ఎక్కువగా ఉంది. అలాగే రోజా గెలుపునకు కృషి చేసిన రెడ్డివారి చక్రపాణిరెడ్డి, జడ్‌పిటిసి మురళీనాథరెడ్డి తమ సపోర్టు గాలి భానుప్రకాష్‌కే అని పరోక్షంగా ప్రకటించారు. అమ్ములు, వెంకటముని, లక్ష్మీపతి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పుత్తూరు, నగరి, విజయపురం, వడమాలపేట, నింద్ర మండలాలు ఉండగా, మంత్రి రోజాకు గత ఎన్నికల్లో వడమాలపేట, నింద్ర ఓట్లే ఎక్కువ మెజార్టీని తెచ్చాయి. దీంతో అప్పట్లో గట్టెక్కారు. అయితే ఈసారి అసమ్మతి సెగ ఈ మండలాల్లో ఎక్కువగా ఉంది. రెండు ఎన్నికల్లోనూ స్వల్ప మెజార్టీనే

మున్సిపల్ ఎన్నికలపుడు ముసలం

నగరి, పుత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో రోజా తన మార్కు రాజకీయాన్ని చాటుకున్నారు. ఛైర్మన్ గిరి నగరికి చెందిన పిజె కుమార్, శ్రీశైలం బోర్డు ఛైర్మన్ రెడ్డివారిపాణిరెడ్డి, వడమాలపేట జడ్‌పిటిసి మురళీనాథ్‌రెడ్డి, నింద్ర సింగిల్ విండో ఛైర్మన్ లక్ష్మీపతి, వెంకటచక్రముని తదితర సీనియర్లను తీసుకున్నారు. కీలక జిల్లాలో ఉన్న ఓ మంత్రి అసమ్మతిని పెంచి పోషించారన్న విమర్శలూ లేకపోలేదు. తనకు తెలియకుండానే తనను వ్యతిరేకిస్తున్న నింద్రకు చెందిన రెడ్డివారి చక్రపాణిరెడ్డికి శ్రీశైలం ఛైర్మన్ పదవి ఇప్పించారని అప్పట్లో ఆర్‌కె రోజా గుర్రుమన్నారు. పుత్తూరుకు చెందిన హరికి మున్సిపల్ ఛైర్మన్ పదవి కట్టబెట్టారు. స్థానికంగా ఉన్న కౌన్సిలర్లు తామూ రేస్‌లో ఉన్నామని, వలసొచ్చిన వారికి ఛైర్మన్ గిరి కట్టబెట్టారని ఆమెపై నిరసన గళం విప్పారు. ఇలా మొదలైన అసమ్మతి పెరుగుతూ గత నాలుగైదు నెలలుగా 'జగన్‌ను గెలిపిస్తాం.. రోజాకు టికెట్ ఇస్తే ఓడించి తీరుతాం' అంటూ అసమ్మతి వర్గం బహిరంగంగానే ఘాటైన విమర్శలు చేసింది. రోజాకు వ్యతిరేకంగా ధర్నాలు కూడా జరిగాయి. ఓ దశలో రోజాకు టికెట్ డౌటేనని చర్చ నడిచింది. ఎట్టకేలకు రోజాకు టికెట్ లభించింది.

## స్వామి ఆశిస్సులతో ఎంపిగా విజయం సాధిస్తా

యాదాద్రి భువనగిరి, తనకు యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, స్వామి వారి దయతో పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తానని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్యామ మల్లేష్ తమ కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

# పెరిగేది కొండంత...దిగేది గోరంత

హైదరాబాద్, బంగారం కొనుగోలుదారులకు గుడ్ న్యూస్.. ధరలు భారీగా పెరుగుతున్న క్రమంలో స్వల్పంగా దిగి వచ్చాయి. గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో పరుగులు పెడుతున్న పసిడి ధరలకు బ్రేక్ పడింది. దీంతో పసిడి ప్రియులకు కాస్త ఊరట లభించింది. సామాన్య జనాలకు అందకుండా కొండెక్కి కూర్చుకున్న ధరలు దిగి వచ్చాయి. ఏప్రిల్ 22వ తేదీ సోమవారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.500 తగ్గగా, 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.550 తగ్గింది. ఇక కిలో వెండిపై రూ.1000 తగ్గింది. తాజా తగ్గుదలతో తెలుగు రాష్టాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,550 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,690గా ఉంది. విజయవాడలోనూ ఇవే ధరలు ఉన్నాయి. దేశరాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73 ,840గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబై, బెంగళూరు, కోల్ కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,840గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.68,450 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.74,670గా ఉంది. ఇక, తెలుగు రాష్టాల్లో కిలో వెండి ధర రూ.89,000గా ఉంది. ఇక, ఢిల్లీ, ముంబైలో కిలో వెండి ధర రూ.85,500 ఉండగా.. బెంగళూరులో రూ.86,000, చెన్నైలో రూ.89,000గా ఉంది.

# అభివృద్ధి పేరుతో నయావంచన

న్యూఢిల్లీ,:వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోదీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుం డా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోం దని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి.అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోదీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోదీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు.

# కేరళలో బర్డ్‌ఫ్లూ కలకలం..అప్రమత్తం అయిన ప్రభుత్వం



తిరువనంతపురం, కేరళ రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ స్వైర విహారం చేస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించే వాహనాలపై నిఘా వేశారు. ముఖ్యంగా కేరళ నుంచి కోళ్ళ దానా, కోళ్ళ ఉత్పత్తులు, కోడిమాంసం, కోడిగుడ్లు వంటివి సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారు. కేరళ రాష్ట్రంలోని ఆలప్పుళా జిల్లాలోని కుట్టనాడులో బర్డ్‌ఫ్లూ కేసులు వెలుగు చూశాయి. ఈ కేసులు వచ్చిన కిలోమీటరు దూరంలోని కోళ్ళఫారాల్లో కోళ్ళతో పాటు కోళ్ళ ఉత్పత్తులను నిర్వీర్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ రాష్ట్ర సరిహద్దులకు ఆనుకునివున్న గ్రామాల్లో నిఘా పెట్టారు. ఇందులో భాగంగా రెండు రాష్ట్రాల మధ్య ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించే సరకు రవాణా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. కేరళ నుంచి రాష్ట్రానికి వచ్చే అన్ని రకాల కోళ్ళ ఉత్పత్తులను తిప్పి పంపుతున్నారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ కేసులు ప్రబలకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, కూరగాయలు, ఇతర కిరాణా సరకులతో వచ్చే వాహనాలను కూడా తనిఖీ చేస్తున్నారు. ఈ వాహనాల టైర్లకు క్లోరిన్ డై ఆక్సైడ్ అనే రసాయనాన్ని పిచికారి చేస్తున్నారు. ఇందుకోసం ఒక పశుసంవర్ధక శాఖ అధికారి, ఒక అసిస్టెంట్, క్రిమి సంహారిణి పిచికారి చేసే ఇద్దరు సిబ్బంది సరిహద్దుల్లోని చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు నిత్యం విధుల్లో ఉంటున్నారు. కేరళ నుంచి కన్నియాకుమారికి వచ్చే వాహనాలను తనిఖీ చేసేందుకు వీలుగా కుమరి జిల్లా సరిహద్దుల్లో కూడా ప్రత్యేక చెక్ పోస్టులను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. పదండాలుమూడు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో గట్టి నిఘా పెట్టారు. ఇక్కడ మూడు బృందాలుగా పశుసంవర్ధక శాఖ అధికారులు డ్యూటీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో కోళ్ళపరిశ్రమకు పెట్టింది పేరైన నామక్కల్‌లోని కోళ్ళఫారాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అన్ని కోళ్ళఫారాల వద్ద క్రిమిసంహార మందులను పిచికారి చేస్తున్నారు. ఈ ఒక్క జిల్లాలోనే దాదాపు ఆరు కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ కోళ్ళఫారాలకు దాణా తీసుకొచ్చే వాహనాల టైర్లకు క్రిమి సంహార మందు పిచికారి చేసిన తర్వాతే లోనికి అనుమతిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఒక్క బర్డ్‌ఫ్లూ కేసు కూడా నమోదు కాలేదని కోళ్ళఫారం యజమానులు అభిప్రాయపడుతున్నారు.

# మెదక్ గెలుపు లక్ష్యంగా హరీష్ ప్రచారం



మెదక్, మెదక్ లోక్‌సభతో పాటు, జహీరాబాద్ లోక్‌సభ గెలుపుపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయన ఈ రెండు సీట్లను గెలిపించుకునే లక్ష్యంతో పగలనక, రాత్రనక కష్టపడుతున్నారు. ఈ రెండు స్థానాలు ప్రతిష్టాత్మకంగా మారడంతో ప్రచార హోరు పెంచారు. సిద్దిపేట జిల్లా నుంచే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో పోలింగ్ రోజు తమ అభ్యర్థికే ఓట్లు పడే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాలకు ప్రత్యేకంగా ఇన్ చార్జిలను నియమించడమే కాకుండా మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తు న్నారు. యూత్, స్టూడెంట్, సోషల్ మీడియా విభాగాలకు దిశానిర్దేశంచేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో 18.12 లక్షల ఓటర్లుండగా వీరిలో అత్యధికంగా బీసీ వర్గాలే ఉన్నాయి. నియోజకవర్గంలోని ఏడు సెగ్మెంట్లలో బీసీ వర్గాలకు చెందిన ఓటర్లు దాదాపు ఆరు లక్షల పై చిలుకు ఉండడంతో అభ్యర్థులందరూ వారిపై ఫోకస్ పెడుతున్నారు. ఇందులో ముదిరాజ్ వర్గానికి అత్యధిక ఓట్లుండడంతో వారి మద్దతు పొందేందుకు అన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా ముదిరాజ్ వర్గానికి చెందిన నీలం మధు బరిలో నిలవడంతో ఆ పార్టీ నేతలు దీన్నే ప్రచార అస్త్రంగా మలుచుకుని ప్రజల్లోకి వెళ్తున్నారు.అలాగే కాంగ్రెస్ కూడా మెదక్ ఎంపి స్థానంపై ప్రత్యే దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ కూడా దృష్టి పెట్టింది. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్లను గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఈ మూడు సెగ్మెంట్లలో అధికంగా ఓట్లను పొందిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం విజయానికి బాటలు వేయాలని ప్రయత్నిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ సైతం ఈ ఎన్నికల్లో ఎక్కువగా ఓట్లు సాధించడానికి పావులు కదుపుతోంది. ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖతో పాటు ముఖ్య నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు.బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని బీఆర్ఎస్ నేతలు ప్రచారాల్లో ప్రస్తావిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఓబీసీ బిడ్డను మూడోసారి దేశానికి ప్రధాని చేయాలని బీజేపీ అభ్యర్థిస్తోంది. సిద్దిపేట నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే, మైనంపల్లి హన్మంతరావుకు బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధిస్తే నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం దక్కుతుందని హామీ ఇస్తున్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నీ తానై ప్రచార వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గ స్థాయి నేతలను కలుపుకుని రోడ్డు షోలు, మార్నింగ్ వాక్ లు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలతో ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

# 'మూడేళ్ల లా కోర్సు'పై సుప్రీంకోర్టు అసహనం



న్యూఢిల్లీ, ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి పూర్తవగానే ఐదేళ్లకు బదులుగా నేరుగా లా కోర్సు (ఎల్ఎల్‌బీ) చదవడానికి అవకాశం కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇంటర్ తర్వాత కోర్సు కరెక్టు కాదని, ప్రస్తుత కోర్సు విధానాన్ని సరిగ్గా ఉందని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది.కాగా, ప్రస్తుతం డిగ్రీ పూర్తి చేసినవారు మాత్రమే నేరుగా కోర్సులో చేరేందుకు అవకాశం ఉంది. ఇంటర్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులైనవారు లా చదవాలంటే ఐదేళ్ల కోర్సులో చేరాల్సి ఉంటుంది. అయితే, ఇంటర్ తర్వాత నేరుగా కోర్సులో చేరేందుకు నిపుణుల కమిటీని నియమించేలా కేంద్రం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కోరుతూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయుని పిటిషన్ దాఖలు చేశారు.మేధావులైన విద్యార్థులు మూడేళ్లలోనే న్యాయవాద కోర్సును పూర్తి చేయగలరని, విధానం వల్ల అయిదేళ్ల కోర్సుతో వారికి సమయం వృథా అవుతుందని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనివల్ల, ముఖ్యంగా అమ్మాయిలు ఇబ్బంది పడుతున్నారని కోర్టుకు తెలిపింది. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్మూర్తి' నిరాకరణ ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 'మూడేళ్లు కూడా ఎందుకు..? హైస్కూల్ పూర్తవగానే నేరుగా లా ప్రాక్టీస్ మొదలు పెట్టేయండి' అని వ్యాఖ్యానించింది.పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వాస్తవానికి న్యాయవిద్యకు ఐదేళ్ల కోర్సు కూడా తక్కువే. అయితే ప్రస్తుత విధానం సరిగ్గా పనిచేస్తోంది. ఆలోచించడానికి ఏం లేదు. ఇక ప్రస్తుతం జిల్లాస్థాయి న్యాయవ్యవస్థల్లో 70 శాతం మంది మహిళలు ఉన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది ఇందులో చేరతారు' అని సుప్రీంకోర్టు ధర్మాసనం. పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని పిటిషనర్‌ను ఆదేశించింది.

# మోడీ ఛరిష్మాను నమ్ముకున్న బిజెపి




హైదరాబాద్,తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పది నుంచి 12 స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోంది. మోడీ ఛరిష్మాతో 12 సీట్లు సాధిస్తామని రాష్ట్ర బిజెపి నేతలు బలంగా నమ్ముతున్నారు. అన్నింటికీ నమో అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అగ్ర నేతలు తెలంగాణలో ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వబోతున్నారు. ఈ మేరకు ఆయా స్థానాలు గెలిచేందుకు ఉన్న అవకాశాలు, అక్కడ అనుసరించాల్సిన వ్యూహాలపైనా రాష్ట్ర నాయకులకు పార్టీ అగ్రనాయకత్వం దిశా, నిర్దేశం చేసింది. క్షేత్రస్థాయిలో తమకు సానుకూలంగా ఉన్న అంశాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు ముఖ్య నేతల ప్రచారం కూడా తోడైతే విజయం సాధించడం సులభమవు తుందన్న భావనను ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే ఆ పార్టీ అగ్ర నేతలు రాష్ట్ర పర్యటనకు క్యూ కడుతున్నారు. పార్టీ ప్రచారానికే కాకుండా ముఖ్య నేతలు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కూడా కొందరు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశాలు ఉన్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణలోని కీలక నేతలు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర అగ్ర నాయకులు కూడా తెలంగాణలో ప్రచారానికి రానున్నారు. ముఖ్య నాయకుల ప్రచారంతో జోరు పెంచేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నెల 25న నామినేషన్ల దాఖలు గడవు ముగియనున్ననేపథ్యంలో పలువురు జాతీయ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రచారానికి వస్తున్నారు. ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరంగల్‌తోపాటు మరో మూడు చోట్ల ఆయన ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల పరిధిలో పార్టీ పరంగా నిర్వహిస్తున్న ప్రచారం, ప్రజలకు చేరవయ్యేందుకు అమలు చేస్తున్న కార్యాచరణ, పోలింగ్ బూత్ స్థాయిల్లో జరుగుతున్న కృషి, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలను ఆయన రాష్ట్ర ముఖ్య నేతలతో ఆయన సమీక్షించనున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు. అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ కూడా ఆది, పార్టీ ఎన్నిలకు సిద్ధమవుతున్న తీరు, క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రచారంపై ఆయన సమీక్షించనున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలోని పలు పార్లమెంట్ స్థానాల పరిధిలో ప్రచారాన్ని నిర్వహించేందుకు ప్రధాని మోదీ కూడా రానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఈ నెలాఖరులో గానీ, మే మొదటి వారంలోగానీ పర్యటనకు రానున్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే ఒకసారి ప్రచారానికి వచ్చారు. మలి విడత ప్రచారానికి రానున్న ప్రధాని మోదీ మూడు నాలుగు సభలతోపాటు రోడ్ షోల్లో పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రధాని పాల్గొననున్న సభలు, రోడ్ షోలకు సంబంధించిన వివరాలను పార్టీ నాయకత్వం ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఈ నెలాఖరు లేదా మే పదో తేదీలోగా రాష్ట్రానికి వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# బందిపోటు పీడ పోవాలంటే అందరూ ఏకం కావాల్సిందే



జగ్గంపేట :ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి రాష్ట్రంలో ఏ వ్యవస్థను వదిలిపెట్టకుండా జగన్ నిర్వీర్యం చేశారని మండిపడ్డారు టిడిపి అధినేత చంద్రబాబు. జగన్ చేసేదంతా విధ్వంసమేనని విమర్శించారు. కేసుల పేరుతో టిడిపి నేతలను వేధిస్తున్నారని. రాష్ట్రంలో వైకాపా విధ్వంసం సృష్టించిందని అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేటలో నేడు జరిగిన ప్రజాగళం సభలో ప్రసంగిస్తూ నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో జగన్ వంటి నేతను ఎక్కడా చూడలేదని అన్నారు. తన జోలికి రావాలంటే అందరూ భయపడతారని, కానీ ఇతడు సైకో కాబట్టి భయమేమీ లేకుండా ఏమైనా చేస్తాడని వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో తాను కూడా బాధితుడినే అని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ, విద్యాశాఖ పనిచేయడంలేదని, ప్రజలకు ఆరోగ్యం అందడంలేదని అన్నారు. ఈ సైకో జగన్ వల్ల అమరావతి పోయింది, పోలవరం పోయింది, పరిశ్రమలు పోయాయి అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు."జడ్జిలను తిట్టేవాళ్లను, సీబీఐ కేసు ఉన్నవాళ్లను పక్కనబెట్టుకుని ఊరేగుతున్నారు. ప్రజలు ఇతని ప్రవర్తనను గమనించాలి. రాష్ట్రాన్ని సర్వం దోచేశారు%ొ% పెరుగు, మీగడ మొత్తం మింగేసి మీకు మజ్జిగ నీళ్లు పోస్తున్నారు. ఇతడికి డబ్బుల పిచ్చి%ొ% డబ్బుల కోసం ఏమైనా చేస్తారు. అందుకే జే బ్రాండ్ పేరుతో నాసిరకం మద్యం తీసుకువచ్చారు. నేను ఉన్నప్పుడు క్వార్టర్ బాటిల్ రూ.60%ొ% ఇప్పుడు రూ.200! మీ డబ్బులు రూ.140 దొబ్బేస్తున్నాడు ఈ జలగ సైకో జగన్. ఈ మద్యం షాపులో అయినా ఆన్ లైన్ పేమెంట్లు ఉన్నాయా? అందులో రహస్యం ఏంటి? ఇవాళ టీకొట్లు, తోపుడు బళ్లలో కూడా ఆన్ లైన్ పేమెంట్లు ఉన్నాయి. కానీ మద్యం షాపుల్లో మాత్రం లేవు. ఇలా రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దెబ్బతీశాడు. మద్యపాన నిషేధం అన్నాడు చేశాడా? మద్యపాన నిషేధం తర్వాతే ఓటు అడుగుతా అని చెప్పిన నీకు ఇప్పుడు ఓటు అడిగే హక్కు ఉందా?ప్రత్యేక హెూదా తెచ్చారా? సీపీఎస్ రద్దు చేస్తానన్నారా లేదా? కరెంటు చార్జీలు తగ్గిస్తానన్నారా లేదా? తగ్గించకపోగా, తొమ్మిదిసార్లు పెంచారు. నా పాలనలో నేను కరెంటు చార్జీలు పెంచలేదు. సమర్థుడైన నాయకుడి పాలనలో చార్జీల పెంపు ఉండదు.జగన్ మోహన్ రెడ్డి ఒక మాట చెబుతున్నారు%ొ% అందరూ ఏకమై వస్తున్నారంట ఆయన ఒక్కడే వస్తున్నాడంట%ొ% ఆయన సింహం అంట! ఒక దొంగ ఒక దోపిడీదారుడు%ొ% మీ ఇంటి మీదికి వస్తే మీరేం చేస్తారు? మనిషికి ఏం దొరికితే అది తీసుకుని రోడ్డు మీదికి వస్తారు, ఊరంతా ఏకమవుతారు, అందరూ కలిసి దొంగను తరుముతారు. రాష్ట్రంలో అదే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో బందిపోటు దొంగొచ్చాడు%ొ% దోపిడీదారుడు వచ్చాడు%ొ% రాష్ట్రాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత.ఇవాళ మేం సూపర్-6 తీసుకువచ్చాం. ఆడబిడ్డ నిధి కింద మహిళలు ఒక్కొక్కరికి రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే రూ.15 వేల చొప్పున ఇస్తాం. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. అన్నదాతను ఆదుకునే క్రమంలో రైతులకు ఏడాదికి రూ.20 వేలు సాయం అందిస్తాం. రైతును రాజుగా చేస్తాం.ఇవే కాకుండా వృద్ధులందరికీ హామీ ఇస్తున్నా నెలకు రూ.4 పెన్షన్ ఇస్తాం. ఏప్రిల్ నుంచే వర్తించేలా ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తాం. ఒక నెల తీసుకోకపోయినా, రెండో నెల తీసుకోకపోయినా మూడో నెల కూడా పెన్షన్ ఇస్తాం. పెన్షన్ పథకం తీసుకువచ్చిందే తెలుగుదేశం పార్టీ. రూ.200 పెన్షన్ ను రూ.2 వేలు చేసింది తెలుగుదేశం పార్టీ. పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం. ఏదో ఇళ్లు కట్టానని చెబుతున్నాడుఇళ్లు కట్టాడా, గూళ్లు కట్టాడా? ఆ ఇళ్లలో పడుకోవడానికైనా సరిపోతుందా? నేను బ్రహ్మాండమైన టిడ్కో ఇళ్లు కట్టాను. ఇప్పుడు హామీ ఇస్తున్నా పేదలందరికీ 2 సెంట్లు గానీ, 3 సెంట్లు గానీ స్థలం ఉచితంగా ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ఇళ్లు కట్టిస్తాం టిడ్కో ఇళ్లు పూర్తిగా ఉచితంగా మీకే ఇస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## మరో 38మందితో కాంగ్రెస్ జాబితా

న్యూఢిల్లీ,ఏపీ ఎన్నికలకు 38 మంది అభ్యర్థుల మరో జాబితాను కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. ఇప్పటికే ప్రకటించిన కొన్ని స్థానాల్లో అభ్యర్థులను మార్చారు. ఈక్రమంలో మైనార్టీలకు కాంగ్రెస్ పెద్దపీట వేసింది. పలు స్థానాల్లో వారికి అధిక సీట్లు కేటాయించారు. శ్రీకాకుళం – అంబటి కృష్ణారావు, బొబ్బిలి– మరిపి విద్యాసాగర్ గజపతినగరం–దోలా శ్రీనివాస్, నెల్లిమర్ల – ఎస్.రమేశ్‌కుమార్, విశాఖపట్నం ఉత్తరం –లక్కరాజు రామారావు, చోడవరం – జగత్ శ్రీనివాస్, యలమంచిలి – టి.నర్సింగ్ రావు, పి.గన్నవరం (ఎస్సీ) – కె.చిట్టిబాబు, ఆచంట – నెక్కంటి వెంకట సత్యనారాయణ, విజయవాడ (ఈస్ట్) – సుంకర పద్మశ్రీ, జగ్గయ్యపేట – కర్నాటి అప్పారావు, తాడికొండ (ఎస్సీ) – మంచాల సుశీల్ రాజా, రేపల్లె – మోపిదేవి శ్రీనివాసరావు,తెనాలి – ఎస్కే బషీద్, గుంటూరు వెస్ట్ – డాక్టర్. రాచకొండ జాన్ బాబు, చీరాల – ఆమంచి కృష్ణమోహన్, ఒంగోలు – తుర్లపాక నాగలక్ష్మి, కనిగిరి – దేవరపల్లి సుబ్బారెడ్డి,కావలి – పొదలకూరి కల్యాణ్, కోవూరు – నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్వేపల్లి – పి.వి. శ్రీకాంత్‌రెడ్డి, గూడురు (ఎస్సీ) డాక్టర్. యు రామకృష్ణారావు సూళ్లురుపేట(ఎస్సీ– చందనమూడి శివ,వెంకటగిరి – పి.శ్రీనివాసులు, కడప– తుమ్మన్ కల్యాల్ అఫ్జల్ అలీఖాన్, పులివెందుల– మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు – బ్రహ్మానందరెడ్డి పాముల ప్రొద్దుటూరు – షేక్ పూల మహ్మద్ నజీర్, మైదుకూరు– గుండ్లకుంట శ్రీరాములు, ఆళ్లగడ్డ– బారగొడ్ల

# నవరత్నాలకు జగన్ మెరుగులు ..మేనిఫెస్టోపైనే లీడర్ల ఆశలు

విజయవాడ : మేమంతా సిద్ధం బస్సు యాత్రతో వైసీపీ అధినేత.. ఏపీ సీఎం జగన్ ఓ క్లారిటీకి వచ్చారు. మనం ప్రజలకు ఏమి ఇచ్చాం. ప్రజలు ఏం కోరుకుంటున్నారు.. అనే అంశాలపై మేథోమథనం చేస్తున్నారు. మరి కొన్ని రోజుల్లో పార్టీ మేనిఫెస్టో విడుదలకు రంగం సిద్ధం చేస్తున్నారు. పులివెందుల నుంచి బయలుదేరిన బస్సు యాత్రలో.. ఎక్కడ చూసినా జనం.. జనం. తన నవరత్నాలపైనే మమకారం కనిపించింది. అన్నికంటే అవ్వా తాతల అనురాగం. అక్కాచెల్లెమ్మల ఆప్యాయతను సీఎం వీక్షించారు. మరింత మెరుగైన మేనిఫెస్టో కూడా అవసరమేనని గుర్తించారు. ఈ నేపథ్యంలో సోమవారం మేనిఫెస్టోలో చేర్చే అంశాలపై పార్టీ నేతలతో భేటీ అయ్యారు.

నవరత్నాల్లో మార్పులు..

ప్రస్తుత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొన్ని మార్పులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అమ్మఒడి పరిధి పెంపు, పెన్షన్లు రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు పెంచే చాన్స్ కనిపిస్తోంది. రైతు రుణమాఫీ కోసం జగన్ పైన పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. 2019 ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలను అమలు చేసామని జగన్ ప్రతీ సభలో చెబుతున్నారు. చెసేదే చెబుతామని..చెబితే చేస్తామని జగన్ స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో చెప్పిన డ్వాక్రా సంఘాల రుణ మాఫీ అమలు చేశారు. దీంతో.. ఈ సారి రైతులు, మహిళల కోసం ఏం ప్రకటిస్తారనేది కీలకంగా మారుతోంది. బస్సు యాత్రలో భాగంగా వివిధ వర్గాలతో జగన్ సమావేశం అయ్యారు. వారి అభిప్రాయాలను సేకరించారు. సమావేశాల్లో ఒక బాక్స్ ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నారు.

రుణమాఫీ పైనే అందరి దృష్టి

రైతుల రుణమాఫీని జగన్ తన మేనిఫెస్టోలో ప్రకటిస్తారా? లేక, రైతు భరోసాను మరింత పెంచుతారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే పార్టీ కేడర్ కూడా రైతులకు రుణమాఫీపైనే ఆసక్తి చూపుతోంది. రైతు రుణమాఫీకి జగన్ అనుకూల నిర్ణయం తీసుకుంటారని, ఎన్నికల్లో గేమ్ ఛేంజర్‌గా మారే అవకాశం ఉంటుందని కేడర్ భావిస్తోంది. మహిళల కోసం కొత్త నిర్ణయాలు ఉంటాయని నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలను టీడీపీ ప్రకటించింది. మరిన్ని హామీలతో మేనిఫెస్టో ప్రకటనకు మూడు పార్టీల నేతలు కసరత్తు చేస్తున్నారు. జగన్ మేనిఫెస్టో ప్రకటిస్తే మరింత మెరుగైన హామీలతో ముందుకు వెళ్లాలనేది కూటమి వ్యూహంగా కనిపిస్తోంది. ఈ స్థితిలో జగన్ నిర్ణయంపైనే అటు వైసీపీ కేడర్.. ఇటు ప్రతిపక్ష కూటమి ఎదురు చూడటం విశేషం.



జగన్ తొలి నామినేషన్ దాఖలు

పులివెందులలో వైఎస్ జగన్ తరుపున మున్సిపల్ వైస్ చైర్మన్ వైవీ మనోహర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైసీపీ నాయకులు జనార్దన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రసుతం తాము జగన్ తరపున తొలి సెట్ నామినేషన్ సమర్పించామని, ఈ నెల 25న జగన్ నామినేషన్ వేస్తారని చెప్పారు. కాగా, పులివెందులలో అదే రోజు బహిరంగ సభ ఉంటుందని, అదేరోజు జగన్ మేనిఫెస్టో వెల్లడించనున్నట్టు తెలుస్తోంది.

## 24న ఇంటర్ ఫలితాల వెల్లడి

హైదరాబాద్, ఇంటర్ ఫలితాల కోసం విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సమయం వచ్చేసింది. ఈనెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల చేయనున్నట్లు తెలంగాణ విద్యాశాఖ వెల్లడించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలు ఒకేసారి విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఫస్టియర్, సెకండియర్‌లో కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 10వ తేదీ వరకు మూల్యాంకణం పూర్తి కాగా, ఫలితాలు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com